జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 13 | హైదరాబాద్, మార్చి 31 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# వేడుకగా భద్రాద్రి రాముని కల్యాణం

కన్నుల పండువగా తలంబ్రాల తంతు
పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

భద్రాచలం: ఆకాశమంత పందిరి.. భూదేవంత మండపం.. 'శ్రీరామ.. జయ రామ.. జయ జయ రామ..' అని భక్తుల హర్షధ్వానాల నడుమ.. పండితుల వేద మంత్రోచ్చారణలు.. మంగళ వాద్యాల ప్రతిధ్వనుల మధ్య భద్రాచలంలోని మిథిలా ప్రాంగణంలో అభిజిత్ ముహూర్తాన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం నివేదన, షాత్తుమురై, మూలవరులకు అభిషేకం నిర్వహించారు. మంగళశాసనాలు పఠించారు. గర్భగుడిలోని మూలమూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తుల కోలాహలం, మంగళవాద్యాలు, కోలాట నృత్యాల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకువచ్చారు. స్టేడియంలోని కల్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అంద చందాలను వర్ణించారు. భక్త రామదాసు సీతారాముల కోసం చేయించిన ఆభరణాలు, ఆలయ క్షేత్ర ప్రాశస్త్యం, కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు. సీతమ్మకు మాంగళ్యధారణ చేశారు. సీతారాములను వధూవరులుగా చూసి భక్తులు తరించారు. సీతా రామచంద్రులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. (మిగతా 6లో..)

# వాలంటీర్‌ల నియామకాన్ని ప్రకటించిన పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి...

## ప్రతీ వాలంటీర్ కు ఇరవై ఐదు వేల జీతం...

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికార సాధనకు మద్దతుగా 10 లక్షల సభ్యుల మద్దతు సాధించడం కొరకు 175 మంది వాలంటీర్స్ 25,000 రూపాయల జీతంతో నియమించబోతున్నామని తెలిపారు పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. వాలంటీర్ గా చేద్దామని అనుకున్నవారు నేటి నుండే తమ పనిని ప్రారంభించవచ్చని, వాలంటీర్లు గా విధులు నిర్వర్తించేటప్పుడు వచ్చే ప్రశ్నలను ఎదుర్కోవడానికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ని నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు.

**ట్రైనింగ్ ప్రోగ్రామ్ వివరాలు :**

తిరుపతిలో ఏప్రిల్ 2 వ తేదీన మూడు గంటలనుండి ఐదు గంటల వరకు, వివరాలకు స్టేట్ కోఆర్డినేటర్ పరమశివన్ ౦91 94400 77239 ను సంప్రదించాలని, విజయవాడలో ఏప్రిల్ 5న మూడు గంటలనుండి ఐదు గంటల వరకు, వివరాలకు స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కందుల చందు యాదవ్ ౦91 90321 33215 ను సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి: కేటీఆర్



హైదరాబాద్: పెట్రోల్ ధరల దోపిడిపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. విపరీతంగా ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం పెంచేసి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను నిలువునా దోచుకుంటుందని ఆరోపించారు. ఈ దోపిడీకి అంతర్జాతీయ ముడిచమురు ధరలను బూచిగా చూపించి కేంద్రం ఇంతకాలం చెప్పిన మాటలన్నీ కల్లబొల్లి కబుర్లేనని తేలిపోయిందన్నారు. (మిగతా 6లో..)




# ఏప్రిల్ 8న సికింద్రాబాద్‌కు మోడీ

హైదరాబాద్ :సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వేస్ గుడ్ న్యూస్ చెప్పింది. తిరుపతికి వెళ్లే వేలాది మంది భక్తుల అవసరాలను తీర్చడానికి... సికింద్రాబాద్ టు తిరుపతి వందేభారత్ ఎక్స్ ప్రెస్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. దీనికోసం ప్రధాని మోడీ ఏప్రిల్ 8న సికింద్రాబాద్ రానున్నారు. అంతేకాకుండా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వచ్చే ఏప్రిల్ 8న ప్రారంభించనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఈ పనులను శంకుస్థాపన చేసేందుకు ప్రధాని మోడీ రానున్నట్లు వెల్లడించారు. ఈ పనులకు ప్రధాని మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనికోసం ఏర్పాట్లు చేస్తున్నామని రైల్వే అధికారులు వివరించారు.

# మోదీ లక్ష్యంగా ...

# ఆప్ పోస్టర్ వార్ ముమ్మరం



న్యూఢిల్లీ : కేంద్రంలో బీజేపీ సారధ్యంలోని నరేంద్ర మోదీ సర్కార్‌పై అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పోరు ఉధృతం చేసింది. మోదీ హటావో దేశ్ బచావో పోస్టర్లతో ఢిల్లీలో కాషాయ సర్కార్‌కు వ్యతిరేకంగా పోస్టర్లతో హోరెత్తించిన ఆప్ దేశవ్యాప్తంగా తన క్యాంపెయిన్‌ను ముమ్మరం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 11 భాషల్లో పోస్టర్ క్యాంపెయిన్‌ను గురువారం చేపట్టింది. ప్రధాని విద్యార్హతలపై మోదీని లక్ష్యంగా చేసుకుని ఆప్ పోస్టర్ వార్‌కు తెరలేపింది. భారత ప్రధానికి విద్యార్హతలు ఉండాల్సిన అవసరం ఉందా అని దేశ రాజధానిలో ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆప్ ప్రశ్నించింది. బీజేపీయేతర ప్రభుత్వాలను మోదీ సర్కార్ తొక్కిపెడుతోందని ఆప్ సహా విపక్షాలు భగ్గుమంటున్నాయి. కాగా, మోదీ సర్కార్ లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ విమర్శలతో విరుచుకుపడ్డారు. దేశంలో సమాఖ్య వ్యవస్ధకు బీజేపీ తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. టీఎంసీ ఆధ్వర్యంలో కోల్‌కతాలో చేపట్టిన నిరసన దీక్షలో దీదీ మోదీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. బీజేపీయేతర రాష్ట్రాలను కాషాయ పాలకులు ఎదగకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. మన జీఎస్టీ సొమ్మునూ కేంద్ర పాలకులు లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. వందరోజుల పని డబ్బును కూడా వారు నిలుపుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## పెరుగు ప్యాకెట్ల పేరును 'దహీ'గా మార్చాలంటూ కేంద్ర సంస్థ ఆదేశం.. హిందీని రుద్దడంపై మండిపడిన స్టాలిన్




చెన్నై: పెరుగు ప్యాకెట్ల పేరును 'దహీ' గా మార్చాలంటూ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. అయితే హిందీయేతర రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తాజాగా పాల సంఘాలు, పాల ఉత్పత్తిదారులకు ఒక ఉత్తర్వు జారీ చేసింది. పెరుగు ప్యాకెట్లపై ఇంగ్లీష్‌లో కర్డ్‌గా లేదా స్థానిక భాషల్లో పేర్కొనే లేబుల్‌ను ఇకపై హిందీ భాషలో 'దహీ'గా పేర్కోవాలని ఆదేశించింది. పాల పదార్థాలైన వెన్న, జున్ను ప్యాక్‌లను కూడా హిందీలోనే పేర్కోవాలని సూచించింది. బ్రాకెట్లలో స్థానిక భాషాల్లో పేర్లు ఉండవచ్చని పేర్కొంది. కాగా, జాతీయ ఆహార భద్రతా సంస్థ జారీ చేసిన ఈ ఉత్తర్వుపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. హిందీయేరత రాష్ట్రాలపై బలవంతంగా హిందీని రుద్దే చర్య అని విమర్శించారు. (మిగతా 6లో..)

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

## ఘనంగా వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు



ఎర్రుపాలెం ,మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం జమలాపురం నందు నిర్వహించబడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలో భాగంగా 9 వ రోజు చైత్ర శుద్ధ నవమి ఉదయం 10:00 గంటలకు లోకకళ్యాణార్థం శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవంలి ప్రారంభం ఐనది. లిగణపతి పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం, సుముహూర్తం తలంబ్రాలులి వంటి వైదిక ప్రక్రియలను అత్యంత వైభవంగా ఉప్పల మురళీమోహన్ శర్మ దంపతులచే నిర్వహించడం జరిగింది. స్వామివారి కళ్యాణోత్సవానికి కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు గారుపట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు కళ్యాణమునకు వచ్చిన భక్తులకు దేవస్థానం నుండి ప్రత్యేక తీర్థ ప్రసాదములు మహా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం 5-00 గంటలకు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారు లిగ్రామ సేవ (ఊరేగింపు)లి నిర్వహించడం జరిగినది. ప్రతి సంవత్సరం వలే శ్రీవారి లిదత్తత దేవాలయమైన వెంకటాపురం శ్రీరామచంద్రస్వామిలి దేవాలయం నందు కూడా లిశ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు , వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఉప్పల కృష్ణమోహన్ శర్మ , ఉప్పల శ్రీరామచంద్రమూర్తి , సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిది ) : ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో గల శ్రీ సీతారామ, భక్తాంజనేయ, అభయాంజనేయ, దేవాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలలో పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో గౌతం కుమార్,ఆలయాల కార్యనిర్వహణ అధికారులు భాగ్యలక్ష్మి, కృష్ణమాచార్యులు, శ్రీనివాసరావు, వీరేశం, కుషాయిగూడ సిఐ వెంకటేశ్వర్లు, జవహర్ నగర్ సిఐ సీతారాములు, నాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాసు, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, గడ్డం రవికుమార్, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, ఏనుగు సీతారాం రెడ్డి, నాగేశ్వర్రెడ్డి, గంప కృష్ణ మల్లారెడ్డి, సార వినోద్, మహేష్ గౌడ్, శివకుమార్ ,కిట్టు,బాలరాజు, పద్మా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లేష్ ,గాయం శ్రీధర్ రెడ్డి, రాఘవరెడ్డి, రాములు, నరసింహ గౌడ్, సోమనాథ్, నరసింహ, దాశ అశోక్, మల్లారెడ్డి సుఖేందర్ రెడ్డి,షేర్ మణమ్మ, మల్కా రమాదేవి, మంజుల, స్థానిక భక్తులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి వారి “కళ్యాణం మహోత్సవం

అత్యంత వైభవంగా నిర్వహించిన నూతన పాలక మండలి సభ్యులు



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: శ్రీరామ నవమి పండగ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం గురువారం అత్యంత వైభవంగా ఆలయ పూజారులు శ్రీనివాసుల శేషాచార్యులు, నారాయణాచార్యులు చే స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవం చలువ పందిళ్ళతో భక్తులు ఆశీస్సులయినారు. ఈ కళ్యాణంలొ ముఖ్య అతిథులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు, ఆలయ చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు దంపతులు, మున్సిపాలిటి వైస్ చైర్మన్ శీలం వెంకటరెడ్డి దంపతులు మరియు తదితరులు స్వామివారి కళ్యాణము పీఠల మీద కూర్చుని భక్తితో స్వామివారిని పూజించారు. ఈ సందర్భంగా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తపరిచినారు. తదనంతరం “అన్నప్రసాద” కార్యక్రమం చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదగా ప్రారంభోత్సవం చేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములతో అన్న ప్రసాద వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి, భక్తులు వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ బిక్కి ప్రసాదు, శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, భక్తులు పల్లపోతు వెంకటేశ్వరావు (కనుమూరు),కరివేద సుధాకర్, బోయపాటి వెంకటేశ్వరరావు, వేముల తిరుపతిరావు, దోకుపర్తి సత్యంబాబు, కపిల్ వాయి జగన్మోహన్రావు, కాశీ విశ్వేశ్వరరావు, పల్లపోతు నరసింహారావు, కమిటీ సభ్యులు పంతంగిశేషగిరి, మామిళ్ళపల్లి సతీష్, చలువాది కృష్ణమూర్తి, దీరావత్ కోటేశ్వరావు, శ్రీమతి హజర్ కృష్ణకుమారి, బాజినేని నాగరాజు, స్వచ్ఛంద సేవకులు పలువురు పాల్గొన్నారు.

# ఇరుక్కుపోయాడా..? ఇరికిస్తున్నారా..?

**రోజుకో మలుపు తిరుగుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వివాదం**

**ముప్పేట దాడికి సిద్ధమైన విపక్షాలు, అస్త్రాలందిస్తున్న అధికార పక్ష నేతలు**

**ఆరోపణల్లో నిజం లేదు, రైతులను మోసం చేస్తే కేసులు పెట్టామంటున్న ఎమ్మెల్యే వర్గీయులు**

**వివో సాక్షాలంటూ రోజుకో వీడియో విడుదల చేస్తున్న అరిజాన్ పాల సంస్థల సభ్యులు**



**“ కేంద్రంలో చక్రం తిప్పాలి. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావాలి. బిఆర్ ఎస్ పార్టీ కి ముందున్న సవాళ్లు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారం గులాబీ బాస్ కు రుచించడం లేదట. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి విషయంలో గుర్రుగా ఉన్నారనే సమాచారం. అందుకే ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, పార్టీకి నష్టం కలిగించే వారిని పక్కకు పెట్టాలనే ఆలోచనలో గులాబీ బాస్ ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యవహారంపై నియోజకవర్గం లోఅనేక వదంతులు చక్కర్లు కొడుతున్నాయి.”**

మంచిర్యాల బ్యూరో, మార్చి 30, ప్రజా పాలన: బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య వివాదాల ఎమ్మెల్యేగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండడని, స్వపక్ష నేతలతోనే ఆయనకు సరైన సఖ్యత ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు. పలు అవినీతి వ్యవహారాల్లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతను తాజాగా అరిజాన్ పాల సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం బెడిసికొట్టి లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా చర్చల్లోకి ఎక్కారు. అయితే ఆరోపణలు వచ్చిన ప్రతిసారి తనకు సంబంధం లేదని తప్పించుకుంటున్న ఎమ్మెల్యేకు అరిజన్ పాల సంస్థ వ్యవహారంలో పక్కాగా ఇరుక్కుపోయాడని చర్చ జరుగుతుంది. తనకు సంబంధం లేదని, ఆరోపణలన్నీ అవాస్తవాలని ఎమ్మెల్యే చెబుతుంటే రోజుకొక వీడియో, ఆడియో విడుదల చేస్తున్న అర్జున్ పాల సంస్థ సభ్యులు ఇదిగో సాక్ష్యాలు అంటూ మీడియా ముందుకు వస్తున్నారు.

**ఎమ్మెల్యే పై పెరుగుతున్న వ్యతిరేకత**

ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యవహార శైలి ఇంతవరకు వివాదాస్పదం కాగా ప్రస్తుతం విపక్షాలకు వస్త్రాలుగా మారాయి. తనకు ఎదురులేదని నియోజకవర్గంలో తనను ఎదిరించే వారే లేరని ఆయన అనుచరులు గొప్పగా చెప్పుకునేవారు. ప్రస్తుతం ఆ సీను రివర్స్ అయిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్యేగా నియోజకవర్గం లో విఫలమయ్యాడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా పూర్తి చేయలేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డాడని, ప్రశ్నిస్తే అయిన అనుచరులతో దాడికి తెగబడ్డాడని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు వెళ్లి సందర్భాల్లో స్థానికులు ఎమ్మెల్యేలు అడ్డుకొని గో బ్యాక్ అంటూ నినాదాలు కూడా చేశారు. మందమర్రి టోల్గేట్ వద్ద సిబ్బందిపై దాడి, సింగరేణి భూములు, ప్రైవేట్ భూముల కబ్జా ఆరోపణలు, అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై హైకోర్టు నోటీసుల వ్యవహారం, తదితర అంశాలన్నీ నియోజకవర్గంలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి.

**అప్రమత్తంగా లేకుంటే ఇక అంతే**

బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు ఇది చాలా కీలకమైన సమయం. ప్రతిపక్షాలు ఎలాగూ ఆరోపణ చేస్తూనే ఉంటాయి. కానీ వారికి అస్త్రాలు అందించడం మన అసమర్థతనే అవుతుంది. ఎమ్మెల్యే నోటి దురుసుకు అధికారులు భయపడి అభివృద్ధి జరగలేదని ఆరోపణలు స్థానికంగా చర్చ జరగడం ఎమ్మెల్యే కు మైనస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీల నాయకులు నియోజకవర్గాన్ని సందర్శించిన సందర్భాల్లో ఎమ్మెల్యే వ్యవహార సరళి ని ఎండ కట్టారు. ఇది రాజకీయ నాయకులకు మామూలే కామన్ ప్రజల కూడా అదే ఆలోచన లో ఉంటేనే ప్రమాదం. తన తప్పు లేదంటున్న ఎమ్మెల్యే తనను గెలిపించిన ప్రజలకు జవాబుదారీ గా నిలవాల్సి ఉంది. ప్రజల మనసును దోచుకోవాల్సిన అవసరం ఉంది. నాయకుడికి ప్రజలే బలము, బలగం. అదేవిధంగా స్థానిక అధికార పార్టీ నాయకులే రెండుగా చీలిపోయి రోడెక్కిన నేపథ్యంలో ఆచి తూచి అడుగులు వేయాల్సి ఉంది. ఇటు ప్రజల మన్ననలు పొందుతూ, అధికార పార్టీలో ఐక్యతను చాటుకుంటూ, గులాబీ బాసు మనసు గెలుచుకోకపోతే దుర్గం చిన్నయ్య కు వచ్చే ఎన్నికల్లో గడ్డు పరిస్థితే అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం



ఇబ్రహీంపట్నం డివిజన్:నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని నడిగడ్డ ఈశ్వరంజనేయ స్వామి దేవాలయంలో ముంత పావని బాలరాజ్,ముంత కావ్య శంకర్ యాదవ్,ముంత శిరీష శ్రీశైలం యాదవ్ దంపతులు పాల్గొని సీతారాముల కళ్యాణం జరిపించాగ ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్

మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ చైర్మన్ వర్కల శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో స్వప్న శివరాజ్ గౌడ్ దంపతులు పాల్గొని సీతారాముల స్వామి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భద్రమోని జంగయ్య కౌన్సిలర్ శంకరయ్య,మడుపు వేణుగోపాలరావు,టీ రాజు,ఓలఓజు నర్సింహా,గురుకుల విద్యాపీఠ చైర్మన్ అంజలి దేవి శ్రీనివాస్,కమిటీ సభ్యులుడోంకి చంద్రయ్య,కాకి సత్య కుమార్,పి మహేందర్,రాముడు,నరేందర్,గణేష్,యాదయ్య,మహేష్,శ్రీరాంసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

శేరిగూడలో

మున్సిపల్ పరిధిలోని శేరిగూడలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కౌన్సిలర్లు వీర్లపల్లి సునీత వెంకటరెడ్డి,అల్వాలా జ్యోతి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మొద్దు వెంకటరెడ్డి,కాయతి దర్శన్ రెడ్డి ల దంపతులు పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఆలయ చైర్మన్ బల్వంత్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి,కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,కాయితి మోహన్ రెడ్డి,క్యామ శంకర్,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాల్ కేంద్రంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి 18వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామస్వామి కళ్యాణం కో ఆప్షన్ సభ్యులు మంజుల పల్లె గోపాల్ గౌడ్,ఎన్ సరిత పాండురంగారెడ్డి పాల్గొని ఘనంగా నిర్వహించగా వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య,బూరుగు వెంకట్ రెడ్డి, బూరుగు పురుషోత్తం రెడ్డి,పల్లె సాంబయ్య గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీతా, రాముల వారి కళ్యాణం ప్రపంచానికి ఆదర్శం



మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధిబీరాముడంటే ధర్మం .రాముడంటే సత్యం. రాముడంటే న్యాయం. రాముడంటే నీతి. రాముడంటే నిజాయితి. రాముడంటే మాతృ ప్రేమ. రాముడంటే పితృ వాక్య పరిపాలన. రాముడంటే సోదర వాత్సల్యం. రాముడంటే నియమం. రాముడంటే నిబద్ధత. రాముడంటే నమ్మకం. రాముడంటే నిరాడంబరం. రాముడంటే నిండు హృదయం. రాముడంటే వినయం. రాముడంటే విధేయత. రాముడంటే విజయం. రాముడంటే విశ్వాసం. రాముడంటే అనురాగం. రాముడంటే ఆప్యాయత. రాముడంటే ఆత్మీయత. రాముడంటే అణకువ. రాముడంటే అహింస. రాముడంటే అందం. రాముడంటే ఆత్మ విశ్వాసం . రాముడంటే ఆత్మ పరిశీలన. రాముడంటే ఆదర్శం. రాముడంటే సమత. రాముడంటే మమత. రాముడంటే మమకారం. రాముడంటే సహనం. రాముడంటే సశ్శీలం. రాముడంటే సమయపాలన. రాముడంటే సహృదయం. రాముడంటే కరుణ. రాముడంటే దయ. రాముడంటే ప్రేమ. రాముడంటే జ్ఞానం. రాముడంటే పరాక్రమం. రాముడంటే పరోపకారం. రాముడంటే ఆదర్శ పాలన. రాముడంటే ధర్మ పరిపాలన. రాముడంటే సాధువర్తనం. రాముడంటే బుజుత్వం. రాముడంటే ధర్మ నిష్ఠ. రాముడంటే ఒకే మాట. రాముడంటే ఒకే బాణం. రాముడంటే ఒకే భార్య. సీతమ్మంటే పోతపోసిన అందం. సీతమ్మంటే సిరి. సీతమ్మంటే సంపద. సీతమ్మంటే సిగ్గు. సీతమ్మంటే బిడియం. సీతమ్మంటే అణకువ. సీతమ్మంటే వినయం. సీతమ్మంటే విధేయత. సీతమ్మంటే వాత్సల్యం. సీతమ్మంటే ప్రేమ. సీతమ్మంటే గొప్ప పతివ్రత. సీతమ్మంటే ముగ్ధ మనోహరం. సీతమ్మంటే సుగుణాల సిరి. సీతమ్మంటే లావణ్యం. సీతమ్మంటే లాలిత్యం. సీతమ్మంటే మహా సాధ్వి. రాముడి లక్షణాలన్నీ పుణికిపుచ్చుకున్న పుడమి పుత్రి. సీతమ్మ రాములవారి కళ్యాణం లోక కళ్యాణం. ప్రతి తెలుగింటి కళ్యాణం. వీరి దాంపత్యం ప్రపంచానికే ఆదర్శం. వీరి జంట కనుల పంట. వీరి అనుబంధం ఆదర్శనీయం. వీరి కళ్యాణం కమనీయం. రమణీయం. మహనీయం. మహద్భాగ్యం. మహదానందం. లోకా సమస్తా సుఖినోభవంతు సమస్త సన్మంగళాని భవంతు జై శ్రీరామ్ జై భారత్ మాత శ్రీరామ నవమి శుభకాంక్షలు మీ కళాకారుడు రాముడు గా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు సీతగా పుణ్యవతి నటించిన సీతారామ కళ్యాణం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.

## అశ్వారావుపేట లో ఘనంగా శ్రీరామనవమి



అశ్వారావుపేట ప్రజాపాలన ( ప్రతి నిధి) అశ్వారావుపేట మండలంలోని పలు దేవాలయాల్లో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో యం పి పి జల్లిపల్లి శ్రీ రామ మూర్తి మండల నాయకులతో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు



శంకరపట్నం మార్చి30 ప్రజాపాలన రిపోర్టర్ :శ్రీరామనవమి సందర్భంగా శంకరపట్నం మండలం లోని వివిద ఆలయాల్లో భక్తులు ఉదయము నుంచే బారులు తీరారు. కన్నాపూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయములో శ్రీ సీతారాముల కళ్యాణము కనుల పండుగగా జరిగినది. ఈకార్యక్రమములో గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి శ్రీమతి దంపతులు, ఎంపీటీసీ మోతె భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి దంపతులు, చైర్మన్ వంగల వసంత నారాయణరెడ్డి దంపతుల చేతుల మీదుగా స్వామి కి పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు మురళిధరాచారి వేద మంత్రోచ్చ రణాలతో కనుల పండుగగా, అంగరంగ వైభవముగా శ్రీరాముడి కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ధర్మారం సర్పంచ్ చుక్కల రవి, కన్నాపూర్ ఉప సర్పంచ్ అర్థం కుమార్, కన్నాపూర్ ధర్మారం మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందాలు, కళాకారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణం తిలకించారు.

## ఎలిమినేడులో ఘనంగా సీతారాముల కళ్యాణం



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ రామనవమి సందర్భంగా తమ స్వగ్రామమైన ఎలిమినేడులోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దంపతులు, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) దంపతులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించారు.

## సీఎం సహాయ నిధి ఎల్. ఓ. సీ లబ్ధిదారుడికి అందజేత




బోనకల్ మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కొత్తపల్లి బాబు కుమార్తె సునీత సిరిపురం వాస్తవ్యులు ప్రస్తుతం రావినూతల గ్రామంలో నివసిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక స్థోమత లేక రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ని ఆశ్రయించగా జిల్లా పరిషత్ చైర్మన్, మధిర ఇంచార్జ్ లింగాల కమల్ రాజు సలహా మేరకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరావు సిఫారసుతో గురువారం 2:00 లక్షల రూపాయల ఎల్ ఓ సి ను అందజేశారు. కొత్తపల్లి బాబు వారి కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం మహోత్సవం వేడుక ఉత్సవాలు



జన్నారం, మార్చు 30, ప్రజాపాలన: మండలంలోని సీతారాముల కల్యాణం ఉత్సవ వేడుకలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఉపవాస దీక్షతో భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. మండలంలో ప్రసిద్ధిగాంచిన రామాలయంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుపుతారు. సీతారాముల కళ్యాణం తో పాటు దేవస్థానంలో ఉదయం నుండి నిత్య పూజలు, అనుష్టానములు, మండపరాధనములు, హెమములు, గోపూజ కార్యక్రమం, పుష్పయాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం, స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద విశర్మ చేయుట జరిగినది. సీతారాముల కళ్యాణం అంటే ప్రతి ఇంట్లో వేడుకనే, ఊరూరా సీతారాముల ఆలయాలు ముస్తాబై సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సీతారాముల కళ్యాణం ఒక పండుగగా ప్రజలు జరుపుకుంటారు. ఏదైనా రాస్తే శ్రీరామ అని మొదలు పెడతాం చంటి పిల్లవాడికి స్నానం చేయిస్తే పాత్రలో మిగిలిన నీళ్లతో శ్రీరామరక్ష, నూరేళ్ల ఆయుస్సుని తల్లి అంటుంది. సీతారాముల కళ్యాణం దర్శించుకుని అనంతరం నియమ నిష్ఠలతో ప్రజలు పూజలు చేస్తారు.

## శ్రీరామ నవమి రోజున అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆనందదాయకం: రసమయి



శంకరపట్నం మార్చి30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బత్తుల మానస, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అత్యంత వైభవంగా జరుపుకునే శ్రీరామ నవమి రోజున భారత రాజ్యాంగ నిర్మాత, భారతీయులందరూ ఆరాధించదగ్గ దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన జరగడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. విగ్రహ దాతలను కీర్తిశేషులు శనిగరం లక్ష్మి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

మధిర, మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:మధిర పట్టణ పరిధిలో లడక్ బజార్ దేశభక్త యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం లడక్ బజార్ ప్రధాన వీధిలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కమనీయంగా జరిగినది. పూజారులు అప్పిలి శ్యామ్ సుందర్ శర్మ, అనంత్ లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, రామిరెడ్డి, రాజేశ్వరి మరియు వెంకట్రామయ్య, భవాని దంపతులు స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు వారి ధర్మపత్ని వసంత రాణి దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని లడక్ బజార్ దేశభక్త యువజన సంఘం బాధ్యులు చెరుపల్లి శ్రీధర్, అరిగే శ్రీనివాసరావు, వలిసెట్టి శ్రీనివాసరావు, గుంటూరు రమణారావు, వరదరాజన్, దినేష్ తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటల పరిశీలన

### పరిశీలించిన ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో వి. అప్పారావు



బోనకల్, మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఆళ్లపాడు,రాయన్నపేట ముష్టికుంట్ల గ్రామాలలోని అకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను జిల్లా ప్రత్యేక అధికారి గురువారం సీఈవో అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో అప్పారావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు చేపట్టిన పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా రైతుల నుంచి సేకరించవలసిన వివరాలు గురించి తెలియజేస్తామన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపిడీవో బి.వేణుమాధవ్ , వ్యవసాయ అధికారి ఏ. శరత్ బాబు , వ్యవసాయ విస్తరణ అధికారులు సాధన, త్రివేణి, నాగసాయి , ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి రూ1లక్ష విరాళం అందజేసిన మేకల అనల హన్మంత్ రెడ్డి



మేడిపల్లి, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, లక్ష్మీనరసింహ కాలనీ మరియు న్యూ శాంతి నగర్ కాలనీలలో శ్రీ రామచంద్రస్వామి కల్యాణ మహోత్సవంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేకల హనుమంతు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యూ శాంతినగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మేకల అనల హన్మంత్ రెడ్డి రూ లక్ష రూపాయలు విరాళంగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు మాజీ కార్పొరేటర్ గొల్లూరు అంజయ్య ,రేగల్ల సతీష్ రెడ్డి, పాండాల శివకుమార్ గౌడ్ ,ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగ భాస్కర్ గౌడ్, కృష్ణ, మేకల శరత్ రెడ్డి, కాయ హనుమంతు,బుత్కూరి నవీన్ గౌడ్,ముత్యం, శివకుమార్ జాన్, అల్లా బాషా తదితరులు పాల్గొన్నారు.

## మధిర రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్మన్




మధిర, మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:అన్యోన్య దాంపత్యానికి మారుపేరైన సీతారామ చంద్రమూర్తులను తమ ఆరాధ్య దైవాలుగా ఇలవేల్పులుగా హిందువులు కొలుచుకుంటారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ వసంత ఋతువులోని చైత్రశుద్ధ నవమి నాడు ప్రతి సంవత్సరమూ ఆదర్శ దంపతులైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా వాడ వాడనా వైభవోపేతంగా దేశ ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు.ఇంటికి పెద్ద కొడుకుగా, కుటుంబ బాధ్యతలకు కట్టుబాట్లకు అత్యంత విలువనిచ్చి, తండ్రి మాట కోసం కఠోర త్యాగాలను తన జీవితంలోకి ఆహ్వానించిన శ్రీరాముడు తర తరాలకు ఆదర్శనీయుడని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తాను నమ్మిన సత్యశీలత, ధర్మనిరతిని ఆచరించిచూపిన శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.కుటుంబ విలువలు క్షీణిస్తున్న వర్తమాన కాలంలో, సీతారాముల ఆశయాలను, విలువలను అన్వయించుకొని ఆదర్శవంతమైన కుటుంబ జీవనాన్ని కొనసాగించేందుకు శ్రీరామనవమి పండుగ ఒక ప్రత్యేక సందర్భమని అన్నారు. ప్రతీ యేటా జరిపినట్టే ఈ యేడు కూడా భద్రాచలం శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కమనీయ రమనీయ అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవం



రాయికల్, మార్చి 30బీ (ప్రజాపాలన ప్రతినిధి): ఆకాశమంత పందిరి భూదేవంత మండపం అన్నట్టు శ్రీరామనవమి(శోభకృతునామ సంవత్సర చైత్ర శుద్ధనవమి) గురువారంనాడురాయికల్ పట్టణం మరియు మండలంలోని తాట్లవాయి, రామోజీపేట, భూపతిపూర్, అయోధ్య, కుమ్మరిపెల్లి గ్రామాలలో మంగళ వాయిద్యాలతో సీతమ్మను శ్రీ రామచంద్రస్వామి వార్లను స్థానిక వివిధ ఆలయాలనుండి భక్తులు,ఆంజనేయస్వామి మాలాధరించిన భక్తులు శ్రీరామభజన పాటలు పాడుతూ, ఉత్సాహంగా నృత్యం చేస్తూ ఎదుర్కొని తీసుకువచ్చి శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయాలలో స్వామి వారికళ్యాణ వేదికలపై శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఆసీనులను చేసి, మంగళ వాయిద్యాలతో భక్తులు,భక్తి పారవశ్యంతో 'శ్రీరామ జయరామ జయ జయ రామ' హర్షధ్వనాల మధ్య,వేద పండితులు,అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కమనీయ రమనీయంగా వైభవోపేతంగా జరిగింది. స్వామి వారికళ్యాణ అనంతరం దేవాలయ నిర్వహకులు మరియు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి రాయికల్ ఎంపీపీ లౌడియా సంధ్యారాణి, సురేందర్, జెడ్పిటిసి అశ్విని జాదవ్, తాట్లవాయి సర్పంచ్ సాగరికశ్రీనివాస్, రామాజిపేట సర్పంచ్ రమ, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ చైర్మన్లు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్




మధిర మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కృషితో మంజూరైన 5 లక్షల రూపాయలు నిధులతో గడ్డం భారతి ఇంటి దగ్గర నుండి సంక్రాంతి వీరయ్య ఇంటి వరకు సర్పంచ్ రావూరి శివ నాగకుమారి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రావూరి రామారావు, వైస్ సర్పంచ్ అన్నం గోపాలరావు, కొర్లగంటి శ్రీనివాసరావు, గుర్రాల నాగిరెడ్డి, గుర్రాల చెన్నకేశవరెడ్డి, గడ్డం పెద్ద వెంకటేశ్వర్లు, సామినేని లక్ష్మణరావు, బుల్లెద్దు సుందర్రావు, వంగర కోటయ్య, చక్రాల పాపయ్య, బోదెడ్డల కృష్ణారావు, కర్ణం బ్రహ్మం, గడ్డం శేషు, పోతులేని కృష్ణారావు,తోటకిట్టయ్య ఉన్నారు.

## గిరిజన తండా ఆధ్వర్యంలో కమనీయంగా శ్రీరామనవమి వేడుకలు



బోనకల్, మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి : శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం తండా పెద్దలు, గిరిజన తండా యువకుల ఆధ్వర్యంలో కమనీయంగా, అంగరంగవైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన కాలనీలో సేవలాల్ జండా సెంటర్ దగ్గర ఉదయం 11.30 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని తండావాసులు, పెద్దలు, యువకులు పచ్చని తోరణాలతో, చలువ పందిళ్ళు వేసి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గిరిజన కాలనీ భక్తులతో పాటు గ్రామంలోని భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గిరిజన తండాలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. సీతారామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తండా పెద్దలు కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పది కాలాలపాటు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం ముగించుకొని సాయంత్రం 7 గంటలకు అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 31, మార్చి 2023

## గొంతు నొక్కుతున్న గోడీ మీడియా

మీడియాను లొంగదీసుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రధానంగా ఐదు పనులు చేస్తోందని క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని విమర్శించే మీడియాకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలను తిరస్కరించడం అందులో ఒకటి. మీడియాకు సంబంధించి ప్రకటనలు లేకపోతే మనుగడ లేదు. ప్రభుత్వ ప్రకటనలే మీడియాకు ప్రధాన ఆర్థిక వనరు. అది పూర్తిగా ఆగిపోతే మీడియా ప్రభుత్వాన్ని పొగడడం మినహా మరో మార్గం వుండదన్నది మోడీ సర్కార్ లెక్క.కార్పొరేట్ మీడియా సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య మంచి సామరస్యం ఉందన్న వాస్తవాన్ని ఇటీవలి పరిణామాలు వెల్లడి చేస్తున్నాయి. అదానీ అవినీతి బాగోతానికి సంబంధించిన కొన్ని విషయాలను అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ జనవరి చివరి వారంలో బయటపెట్టింది. ప్రపంచంలోకెల్లా అత్యంత ధనిక కార్పొరేట్‌గా అవతరించేందుకు అదానీ కంపెనీలు షేర్ ధరలు పెంచాయన్నది అందులో కీలకమైన అంశం. దీంతో అదానీ పతనం మొదలైంది. ఇది ప్రపంచ మీడియాలో పతాక శీర్షికలకెక్కగా, భారత మీడియా మాత్రం సాధారణ వార్తకు మించిన ప్రాధాన్యత ఇవ్వలేదు. మరోవైపు అదానీ ఒక్కరోజులో రెండు పూర్తి పేజీ ప్రకటనలు ప్రచురించి మీడియాను ప్రభావితం చేశాడు. కొన్ని జాతీయ వార్తాపత్రికలైతే హిండెన్‌బర్గ్ కథనాన్ని మొదటి పేజీలో ఇవ్వనేలేదు. ఇలాంటి వార్త బయటికి వచ్చినప్పుడు దీనికి కొనసాగింపుగా మరిన్ని పరిశోధనలు, బ్రేకింగ్ స్టోరీలు వస్తాయని నాలాంటి పాఠకులు భావించారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిన దేశంలోని అత్యంత సంపన్నుడు కుప్పకూలడం అనేది జాతీయ మీడియాకు పెద్ద వార్తగా కనిపించలేదు. దీన్ని కేవలం ఒక వ్యాపార సామ్రాజ్య పతనంగా మాత్రమే చూడలేం. భారత ప్రధాని నరేంద్ర మోడీ నీడలో ఎదిగిన వ్యాపారవేత్త అదానీ. అందువల్ల ఆ తర్వాత కూడా ఈ వార్తల తదుపరి అంశాలను ఇవ్వడానికి, అసలు నిజానిజాలను బయటకు తీసుకురావడానికి ఏ మీడియా సంస్థా ఇష్టపడలేదు. ఈనాడు భారతీయ మీడియా అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల పనిని విచారించడానికి భయపడుతోంది. అధికారులను ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడగకుండా మీడియా అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ అన్నట్టు ఇండియాలో పరిశోధనాత్మక జర్నలిజానికి తెర పడిందా అన్న అనుమానం వచ్చే పరిస్థితి ఏర్పడింది. మీడియా మౌనానికి కారణం ఏమిటి ? అదానీ కంపెనీలకు, మీడియాకు మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలే ఈ వార్తను కప్పిపెట్టడానికి ప్రధాన కారణమని 'న్యూస్ లాండ్రీ' ప్రచురించిన నివేదిక వెల్లడిస్తోంది. అర్థబలాన్ని ఉపయోగించి అదానీ కంపెనీకి వ్యతిరేకమైన వార్తలను అడ్డుకోవడంలో విజయం సాధించారు (అదానీ కంపెనీల గురించి ఇంతకు ముందు చెప్పినట్లు భారీ ప్రకటనలు ఇస్తున్నారు). ఇప్పుడు మీడియా మునుపటిలా అదానీ, ఇతర అనేక కార్పొరేట్లకు వ్యతిరేకంగా వార్తలు ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. దీనికి రకరకాల కారణాలున్నాయి. అందులో ఒకటి నేడు మీడియా ఎక్కువగా కార్పొరేట్ల చేతిలో వుంది. నయా ఉదారవాద యుగంలో, వార్తా ప్రయోజనాల కంటే యజమానుల ప్రయోజనాలే ప్రధానంగా తయారైనాయి. భారతదేశంలో కార్పొరేట్లు, అతివాద హిందూత్వ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతులు కలిపి ముందుకు సాగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే అదానీ కుంభకోణం గురించిన వార్తలను ఈ మీడియా ప్రచురించదు. రెండవది, మీడియా కార్పొరేట్ల మధ్య 'రహస్య ఒప్పందం' కూడా కార్పొరేట్ వ్యతిరేక వార్తలను అందించకుండా మీడియాను నిరుత్సాహపరుస్తున్నది. ప్రధాన జాతీయ వార్తాపత్రికలకు అనేక కంపెనీలలో వాటాలున్నాయి. అలాంటి కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈ మీడియా ఎలాంటి వార్తలను ప్రచురించదనేది గ్యారెంటీగా చెప్పవచ్చు. 'మోడీస్ ఇండియా - హిందూ నేషనలిజం అండ్ ది రైజ్ ఆఫ్ ఎత్నిక్ డెమోక్రసీ' అనే పుస్తకంలో...ప్రజాస్వామ్యం యొక్క నాల్గవ స్తంభం కార్యనిర్వాహక వ్యవస్థకు సహ స్తంభంగా ఎలా మారిందో క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ వివరించారు. ప్రధాన స్రవంతి మీడియా 2002 గుజరాత్ అల్లర్లలో మోడీ పాత్ర గురించి చెప్పడానికి కొంత సుముఖంగా ఉంది. ప్రధానిగా తాను ఏం చెబితే అది వినడం, ప్రశ్నలు వేయకపోవడం మోడీ విధానం. తాను చెప్పాలనుకున్నది 'మన్ కీ బాత్' ద్వారా, ట్విట్టర్ ద్వారా చెప్పే విధానం మోడీది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఎన్‌డిఎ సమావేశం ముగిసిన తర్వాత, ముఖ్యమైన క్యాబినెట్ సమావేశాల తర్వాత మీడియాను కలుస్తుండేవారు. అయితే ఇప్పుడు ఢిల్లీ జర్నలిస్టులకు ప్రధాని మోడీ విలేకరుల సమావేశానికి హాజరైన అనుభవం లేదు. అలాగే మాజీ ప్రధానులందరూ విదేశాలకు వెళ్లేటప్పుడు జర్నలిస్టులను తమ వెంట తీసుకెళ్లేవారు. విమానంలో ప్రధాని మీడియా సమావేశం ఏర్పాటు చేసేవారు. కానీ మోడీ ప్రధాని అయ్యాక ఇవేవీ జరగడంలేదు. కోవిడ్ రాకతో పార్లమెంట్ లోకి మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధించారు. మీడియాను లొంగదీసుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రధానంగా ఐదు పనులు చేస్తోందని క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని విమర్శించే మీడియాకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలను తిరస్కరించడం అందులో ఒకటి. మీడియాకు సంబంధించి ప్రకటనలు లేకపోతే మనుగడ లేదు. ప్రభుత్వ ప్రకటనలే మీడియాకు ప్రధాన ఆర్థిక వనరు. అది పూర్తిగా ఆగిపోతే మీడియా ప్రభుత్వాన్ని పొగడడం మినహా మరో మార్గం వుండదన్నది మోడీ సర్కార్ లెక్క.మీడియాను లొంగదీసుకోడానికి మరొక మార్గం ఏమిటంటే సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి దాడులు నిర్వహించడం. కోవిడ్-19 రెండవ వేవ్ సమయంలో ప్రముఖ హిందీ వార్తాపత్రిక దైనిక్ భాస్కర్ ఒక ఫొటోను ప్రచురించిన మరుసటి రోజే ఇ.డి ఆ సంస్థ కార్యాలయాన్ని సందర్శించింది. దీంతో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు తగ్గుముఖం పట్టాయి. ఇక చివరగా తమిళనాడులో బీహారీలను వేటాడుతున్నారని నకిలీ వార్తలు ఇచ్చి బిజెపి కి సహకరించిన ప్రధాన మీడియా సంస్థల్లో ఇదీ ఒకటి.ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్న 'న్యూస్ క్లిక్' అనే వెబ్ పోర్టల్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ ఇల్లు, కార్యాలయంపై ఇ.డి దాడులు చేసింది. 114 గంటల పాటు ఇంటిని సోదా చేశారు. ఒక రోజుకు పైగా కార్యాలయాన్ని ముట్టడించగా, ఐదు రోజులు ఇంటిని ముట్టడించారు. అప్పుడు ఏమీ దొరకలేదు. ఇతర మీడియాలకు భిన్నంగా 'న్యూస్ క్లిక్' ఇప్పటికీ బిజెపి వ్యతిరేక వేదికగానే నిలుస్తోంది. ఎన్‌డి టీవీ కార్యాలయంపై కూడా దాడి చేశారు.ప్రచురించడానికి, ప్రసారం చేయడానికి తాత్కాలికంగా అనుమతిని నిరాకరించడం ద్వారా మీడియాను కట్టడి చేయడం మరొక పద్ధతి. ఒకానొక సమయంలో, ఢిల్లీ అల్లర్లను నివేదించిన విధానాన్ని విమర్శించినందుకు ఏషియా నెట్, మీడియా వన్ ప్రసార అనుమతి నిరాకరించబడింది. ఏషియా నెట్ క్షమాపణ చెప్పిన తర్వాతే ప్రచురించడానికి అనుమతి లభించింది. ఆ తర్వాత మీడియా వాణికి కూడా అదే అనుభవం ఎదురైంది. ఆఖరికి మీడియా వాణిని ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పుల్వామా దాడిలో ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడిన ఎన్‌డి టివి కి ప్రసార అనుమతి కూడా నిరాకరించబడింది.

## ఎదురు దెబ్బలు తగిలినా ఆగని అమెరికా యుద్ధోన్మాదం




ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్థ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. ఇటీవలి వరకు అమెరికా తొత్తుగా ఉన్న హొండూరాస్ ఆదివారం దానితో సంబంధాలను తెగతెంపులు చేసుకొని చైనాతో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంది. ఇంతకు ముందున్న ప్రభుత్వం అమెరికా ప్రాపకం కోసం తైవాన్‌ను ఒక దేశంగా గుర్తించింది. ఇప్పుడు అక్కడ వామపక్ష శక్తులు అధికారానికి రావటంతో సీన్ రివర్స్ అయ్యింది. మారుతున్న బలాబలాలకు నిదర్శనంగా 2016 నుంచి ఇప్పటి వరకు తొమ్మిది దేశాలు తైవాన్‌ను వదలి చైనాతో సంబంధాలు పెట్టుకున్నాయి. హొండూరాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపిన అమెరికా చివరికి చేసేదేమీ లేక మీ నిర్ణయాన్ని గౌరవిస్తామని చెప్పింది. ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్థ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. రక్షణ సన్నద్ధతను కొనసాగించేందుకు జో బైడెన్ ప్రభుత్వం రికార్డు స్థాయిలో బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. దీనితో ప్రతి విభాగాన్ని సంసిద్ధం గావించవచ్చన్నారు. మొత్తం లక్ష కోట్ల డాలర్లను బైడెన్ సర్కార్ సిద్ధం చేసింది. మిలిటరీ ఎత్తుగడల గురించి కూడా మిలే, ఆస్టిన్ వెల్లడించారు.

ఆర్థికంగా దిగజారుడును మిలిటరీ హింసాకాండ ద్వారా పూడ్చుకోవచ్చని అమెరికా భావిస్తున్నది. ఏ దేశంలోనూ లేని విధంగా చైనాలో సంపద, వృద్ధి జరుగుతున్నదని, చైనా సంపద ఎంతగా పెరిగితే అంతగా ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్న భయం అమెరికాకు పట్టుకుంది. సినిమాలు, టీవీ చిత్రాల ద్వారా అమెరికన్లకు ముప్పు ఎలా ఎటువైపు నుంచి వస్తున్నదో చూపటం అక్కడ జరుగుతున్నది. వాటిలో గతంలో రష్యన్లు, ఇతర అమెరికా వ్యతిరేకులను ప్రతి నాయకులుగా చూపేవారు. వారి మీద అమెరికన్లలో ద్వేషం పుట్టించేవారు. ఇప్పుడు చైనా, ఇతర దేశాల వారిని కూడా ప్రధానంగా చూపుతున్నారు. దానిలో భాగంగానే ఇటీవల కొన్ని అమెరికా సంస్థలు, పార్లమెంటు లోని రిపబ్లికన్ పార్టీ సభ్యులు కొన్ని ఊహాజనిత యుద్ధ క్రీడలను కంప్యూటర్లలో సృష్టించి జనానికి చూపుతున్నారు. వాటి ప్రకారం 2025 నాటికి తైవాన్ అంశం మీద అమెరికా-చైనా పోరుకు తలపడతాయని, దానిలో చైనా ఓడిపోతుందని చిత్రించారు. ఇది హాలీవుడ్ సినిమా వంటిదే. వాటిలో అమెరికా సిఐఎ గూఢచారులను తెలివిగల వారిగా ఇతర దేశాల వారిని దద్దమ్మలుగా చిత్రిస్తారు. నిజానికి ఇంతవరకు ఏ ఒక్క యుద్ధంలోనూ అమెరికా గెలిచిన ఉదంతం లేదు. అమెరికా రిటైర్డ్ నావీ అధికారి మార్క్ మాంట్‌గోమరీ ఓర్లాండోలో రిపబ్లికన్ ఎంపీలకు చైనాతో పోరు అనే ఒక ఊహా చిత్రాన్ని చూపాడు. దానిలో వేలాది మంది అమెరికన్లు మరణిస్తారని, విమానవాహక నావలను ముంచివేస్తారని చిత్రించాడు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మిలిటరీలో పని చేస్తున్న వారిలో 15 నుంచి 50 మంది లేదా దేశం మొత్తంగా ఐదు నుంచి ఇరవై వేల మంది ఒక వారంలో మరణిస్తారని చూపాడు. దానిలో తైవాన్ రక్షణకు అమెరికా దళాలు చైనా ప్రధాన ప్రాంతంపై ఎలా దాడి చేసేది, దాని నౌకలను ఎలా ముంచేది, మిలిటరీని ఎలా చక్రబంధం చేసేది, వివిధ కోణాల్లో జరిగే పర్యవసానాలను చూపారు. ఇలాంటి వాటిని బూచిగా చూపి అమెరికా తన దుర్మార్గాలకు జనం సమ్మతిని సృష్టించాలని చూస్తున్నది. ఉక్రెయిన్ మాదిరి కాకుండా తైవాన్ ఆక్రమణకు చైనా పూనుకుంటే నేరుగా అమెరికా మిలిటరీని దింపుతారా అన్న ప్రశ్నకు జో బైడెన్ అవును అని సమాధానమిచ్చాడు. ప్రజాబలం, పట్టుదలలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ మిలిటరీ రీత్యా అమెరికాతో 50 సంవత్సరాల నాడు వియత్నాం సరితూగే స్థితిలో లేదు. అయినా బతుకు జీవుడా అంటూ అమెరికా మిలిటరీ ఎలా పారిపోయిందీ ప్రపంచమంతా చూసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిందీ అదే. తాలిబాన్లకు సలాం కొట్టి అమెరికన్లు వెళ్లారు. అలాంటిది చైనాతో ఢకొనెగలమని అమెరికన్లను నమ్మించేందుకు అక్కడి యుద్ధోన్మాదులు చూస్తున్నారు. "నూతన యుగంలో తైవాన్ సమస్య, చైనా పునరేకీకరణ" అనే పేరుతో 2022 ఆగస్టు పదవ తేదీన చైనా ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. తైవాన్ తనలో అంతర్భాగమే అని మరోసారి స్పష్టం చేసింది. ఒకే చైనా సూత్రానికి ఐరాస సాధారణ అసెంబ్లీ 2758వ తీర్మానం ద్వారా కల్పించిన చట్టబద్దతపై ఎలాంటి సందేహం లేదని, ప్రపంచమంతటా గుర్తింపు పొందిందని దానిలో పేర్కొన్నారు. శాంతియుతంగా పునరేకీకరణ జరగాలని, తప్పనిసరైతే బలప్రయోగం తప్పదని కూడా స్పష్టం చేశారు. ఒకే దేశం-రెండు వ్యవస్థలనే విధానం కింద తైవాన్‌కు హామీ ఇస్తున్నట్లు తెలిపింది. చైనాపై ఒత్తిడి పెంచే పన్నాగంలో భాగంగానే నేడు ఉక్రెయిన్, రేపు తైవాన్ అన్న ప్రచారాన్ని అమెరికా ప్రారంభించింది. దేనికైనా సిద్ధమేనని చైనా కూడా స్పష్టం చేయదలచుకుంది. తాజాగా మిలిటరీకి అందచేసిన వాటితో సహా విన్యాసాల్లో భూ, సముద్ర, గగన తల అస్త్రాలన్నింటినీ బహిరంగంగానే చూపింది. ఉక్రెయిన్ సంక్షోభం తరువాత చైనా-రష్యా బంధం మరింతగా బలపడిన పూర్వరంగంలో చైనా మీద మరింతగా కేంద్రీకరించాలని అమెరికా గూఢచార సంస్థలు ఒక నిర్ణయానికి వచ్చాయి. దానికి ప్రతిగానే ఇటీవల జిన్‌పింగ్ మాస్కో వెళ్లి పుతిన్‌తో మరింత గట్టిగా బంధానికి తెరతీశాడు. ఏడు దశాబ్దాల నాడున్న చైనాకు నేటి చైనాకు ఏ విధంగానూ పోలికే లేదు. ఇరాన్-సౌదీ ఒప్పందాన్ని కుదిర్చి తన పలుకుబడి ఏమిటో ప్రపంచానికి చాటింది. ఇటీవల డేనియల్ ఎల్స్‌బర్గ్ బయటపెట్టిన పెంటగాన్ పత్రాల్లోని వివరాల ప్రకారం 1958లో తైవాన్ విలీనానికి పూనుకోవాలని మావో నిర్ణయించారని, దాన్ని గ్రహించిన అమెరికా వెంటనే తన సప్తమ నౌకా దళాన్ని దాడికి వీలైన దూరానికి పంపిందని స్పష్టమౌతోంది. ఒకవేళ మిలిటరీ తైవాన్‌ను కాపాడలేకపోతే అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు అధ్యక్షుడు ఐసెన్ హోవర్ అనుమతి ఇచ్చాడు. తైవాన్ పాలకుడు చాంగ్‌కై షేక్‌ను, తైవాన్‌ను ఎలాగైనా కాపాడటం అమెరికాకు ప్రాముఖ్యత కలిగిన అంశం. అందుకు పూనుకొని విఫలం కావటం ఆసియాలో పరువు తక్కువ, దాన్ని కాపాడుకొనేందుకు ఎంతకైనా తెగించాల్సిందేనని మిలిటరీ జనరల్స్ చెప్పారు. అప్పటికే అవసరం లేకున్నా జపాన్‌పై అణు దాడి జరిపిన అమెరికా కమ్యూనిజం విస్తరణను అడ్డుకోవాలని చూసింది. తైవాన్‌కు సమీపంలోని ప్రధాన భూభాగంలో ఒక చిన్న మిలిటరీ కేంద్రం తప్ప చైనా వద్ద అప్పటికి అణుబాంబులు గానీ, విమానవాహక నౌకలుగానీ లేవు. ఆర్థికంగా పటిష్టత కూడా లేదు. సోవియట్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. 1959లో టిబెట్‌లో దలైలామా తిరుగుబాటు, అదే ఏడాది చైనా అణు కార్యక్రమానికి సహకరించేది లేదని సోవియట్ ప్రకటించింది. రెండు దేశాల పార్టీల మధ్య సైద్ధాంతిక విభేధాలు తీవ్రమౌతున్న తరుణంలో అన్ని అంశాలను చూసినపుడు వెనక్కు తగ్గటమే మంచిదని నాటి చైనా నాయకత్వం భావించింది. తరువాత దేశాన్ని పటిష్టం గావించటం మీద శ్రద్ధ పెట్టింది. ఇప్పుడు ఆ బలహీనతలన్నింటినీ అధిగమించింది. గతంలో ఐసెన్ హోవర్ మాదిరే ఇప్పుడు జో బైడెన్ కూడా ఉక్రెయిన్ మాదిరి కాకుండా అవసరమైతే మిలిటరీని దింపుతామని ప్రకటించాడు. గతంలో మావో మాదిరి ఇప్పుడు జిన్‌పింగ్ వెనక్కు తగ్గేందుకు చైనా సిద్ధం కాదు. అన్ని రంగాల్లో ఢ అంటే ఢ అనేందుకు దీటుగా దేశాన్ని రూపొందిస్తున్నాడు. అందుకే నిప్పుతో చెలగాటాలు ఆడవద్దని బైడెన్‌తో భేటీలో జిన్‌పింగ్ హెచ్చరించగలిగాడు.

## మీ ఏలుబడిలో చీకటి రోజుల మాటేమిటి?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 'ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. మోదీ పాలన ఎమర్జెన్సీని మించిపోతోంది' అంటూ వ్యాఖ్యానించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఆపాదించి విమర్శించడం ఎంత వరకు సమంజసం? ఒకపక్క ముప్పై లక్షలమంది నిరుద్యోగ యువత భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తూ పలు పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై రాష్ట్రం అట్టుడుకుతుంటే స్పందించని ముఖ్యమంత్రి కేసీఆర్, రాహుల్ విషయంలో మాత్రం వెంటనే ఎందుకు స్పందిస్తున్నారు? బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల గోస కంటే రాజకీయాలే ముఖ్యమైపోయాయా?గతంలో, ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, కొండగట్టు బస్సు ప్రమాదంలో భక్తులు మరణించినప్పుడు, రోజుకు ఒకరిద్దరి చొప్పున రైతులు ఆత్మహత్యలు చేసుకొని రాలిపోతున్నప్పుడు, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, ఇస్తామన్న నిరుద్యోగ భృతి అందక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పుడు... ఇలా ఎప్పుడూ స్పందించని కేసీఆర్ ఇవాళ రాహుల్ గాంధీ విషయంలో అంత వేగంగా స్పందించారంటే ఆయన ప్రాధామ్యాలేమిటో అర్థం కావటం లేదా? వివిధ కోర్టుల్లో శిక్షలు పడి చట్టసభల్లో సభ్యత్వాన్ని కోల్పోవడం ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నిబంధన కాదు. గతంలో కూడా బీజేపీతోపాటు పలు రాజకీయ పార్టీల నాయకులు కోర్టుల్లో నేరస్తులుగా ఋజువు కాగానే చట్టసభల్లో సభ్యత్వాన్ని కోల్పోయారు. పశువుల దాణా కుంభకోణంలో దోషిగా కోర్టు ప్రకటించగానే బిహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ లోక్?సభ సభ్యత్వం రద్దయింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నది యూపీఏ ప్రభుత్వమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష పడగానే తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత తన పదవులన్నీ కోల్పోయారు. అలాగే లక్షద్వీప్ ఎన్సీపీ ఎంపీ మహ్మద్ ఫైజల్‌కు స్థానిక న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష విధించడంతో లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే విక్రమ్‌సింగ్ షైనీ 2013లో జరిగిన ముజఫర్‌నగర్ అల్లర్ల కేసులో 2022లో శిక్ష పడగా తన సభ్యత్వాన్ని కోల్పోయారు. ఉత్తరప్రదేశ్‌కే చెందిన మరో బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సింగర్ మరో కేసులో శిక్ష పడి సభ్యత్వాన్ని కోల్పోయారు. అధికారంలో బీజేపీ ప్రభుత్వమే ఉన్నప్పటికీ వీరు తమ సభ్యత్వాన్ని కోల్పోయారు. ఒకవేళ అది ప్రభుత్వం, పార్టీ తీసుకునే నిర్ణయమే అయితే బీజేపీ తమ పార్టీ సభ్యుల సభ్యత్వం రద్దుకాకుండా కాపాడుకొని ఉండేదిగా?చట్టం ముందు అందరూ సమానమే, తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే... లాంటి మాటలు చెప్పే ప్రభుత్వ పెద్దలే, నాయకులే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం లోక్?సభ సెక్రటేరియట్ రాహుల్ గాంధీపై చర్యలు తీసుకుంటే తప్పుపట్టడం ఏమిటి? దాన్ని బీజేపీకి ఆపాదించడం ఏమిటి? నోటి దురుసుతనంతో ఇబ్బందుల పాలవడం రాహుల్ గాంధీకి కొత్త కాదు. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు విషయంలో కూడా ఇలాగే ప్రధాని మోదీపై నోరు పారేసుకున్నారు. అప్పుడు మోదీని ఉద్దేశించి 'చౌకీదార్ చోర్ హై' అని విమర్శించడంతో, సుప్రీంకోర్టు తీవ్ర చర్యలకు పూనుకోగా రాహుల్ బేషరతు క్షమాపణలు చెప్పి ఆ కేసు నుంచి బయటపడ్డారు. లేకుంటే ఆయన అప్పుడే తన సభ్యత్వాన్ని కోల్పోవలసి వచ్చేదేమో. అప్పుడు క్షమాపణ చెప్పినట్టే ఈ కేసులోనూ క్షమాపణ చెబితే సూరత్ కోర్టు కూడా సుప్రీంకోర్టు లాగా అర్థం చేసుకొని మందలించి వదిలిపెట్టేదేమో? మరి ఎందుకలా చేయలేదు? ఇప్పుడు జరుగుతున్న పరిణామాలన్నింటిని పరిశీలిస్తే రాజకీయాల కోసమే బీఆర్?ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రయత్నిస్తున్నాయనిపిస్తోంది.కోర్టు నిర్ణయం ప్రకారం రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయినా, ఎమ్మెల్సీ కవిత మద్యం దందా కేసులో ఇరుక్కొని విచారణ ఎదుర్కొంటున్నా, బీఆర్ఎస్ మంత్రివర్గంలోని కొందరు మంత్రులు, నాయకులు అక్రమ సంపాదన విషయంలో ఇన్‌కమ్ టాక్స్, ఈడీ, సీబీఐల దాడులు ఎదుర్కొన్నా... ఈ చట్టబద్ధ చర్యలపై 'కక్ష సాధింపు చర్య'లన్న ముద్ర వేసి వీటిని బీజేపీకి ఆపాదించడం ఎంతవరకు సబబు? అదేనిజమైతే మీ మంత్రివర్గంలో ఇంకా బోలెడు మంది మంత్రులు, పార్టీలో అగ్రశ్రేణి నాయకులున్నా వారెవరిపైనా కేంద్ర సంస్థల దాడులు జరగలేదు కదా? రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు కావటం ప్రజాస్వామ్యంలో చీకటి రోజయితే, మరి కరోనా కష్టకాలంలో మంత్రిగా ఈటెల రాజేందర్ పనితీరు భేష్ అని ప్రశంసించిన మీరే, కొద్దిరోజుల్లోనే ఆయనను అవమానకరంగా మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడం భేషయిన ప్రజాస్వామ్యమా? రాష్ట్రంలో నిత్యం బీజేపీతో సహా విపక్షాల కార్యకర్తలపైన, నాయకులపైన అక్రమ కేసులు బనాయించటం, ప్రశ్నించే గొంతుకలను జైలుపాలు చేయడం ఏ విధంగా ప్రజాస్వామ్య బద్ధం? చీటికి మాటికి 'కేంద్రం తెలంగాణను చిన్న చూపు చూస్తోంది' అని విమర్శించడం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు పరిపాటిగా మారింది. ఇప్పటికైనా ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో ఆలోచించి ప్రజల ముందు చులకన కాకుండా వాస్తవ దృక్కోణంలో చూస్తూ ప్రజల మన్ననలు పొందే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. లేకుంటే రాష్ట్ర ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారును తీసుకురావడం ఖాయం.

## టీచర్స్ కాలనీలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు.. భారీగా అన్న సంతర్పణ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :హిందువులు ప్రతి సంవత్సరం జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగలలో శ్రీరామ నవమి ఒకటి. ఇది మహా విష్ణువు ఏడవ అవతారంగా చెప్పే శ్రీరాముని జన్మదినాన్ని సూచిస్తుంది. పద్నాలుగు సంవత్సరాల వనవాసము చేసి, ఆపై రావణ సంహారం గావించి తిరిగి సీతాసమేతంగా అయోధ్య చేరిన శ్రీరాముడు చైత్ర శుద్ధ నవమి నాడే పట్టాభిషిక్తుడైనాడు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ ముహూర్తాన్నే జరిగిందని భక్తుల విశ్వాసము. అందుకే శ్రీరామ నవమి రోజున దేవాలయాల్లో ఈ ఘట్టాలన్నింటినీ నిర్వహిస్తారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేడుకగా జగ్గంపేటలో రామాలయాలలో నిర్వహించారు. సీతారాములను పల్లకిలో ఊరేగించారు. జగ్గంపేట టీచర్స్ కాలనీలో రామాలయంలో ఈరోజు శ్రీరామ నవమి వేడుకలు ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ పాల్గొని సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం వీక్షించారు. నిర్వాహకులు పానకం తయారు చేసి భక్తులకు పంచారు. భక్తులకు భారీ ఎత్తున అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,కపావరపు ప్రసాద్, నిలపల్లి అప్పారావు,కిలపర్తి వీరబాబు,మువ్వల ప్రసాద్, వైబోగుల దుర్గ ప్రసాద్, ఇసరాపు సురేష్, నమ్మి శివ, ప్రసాద్, కేతగిరి రఘు, తదితరులు

## శ్రీరాముని కళ్యాణం, పటం మేరీమిన అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నగ్రామస్తులు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన ప్రతినిధి: పాకాల మండలం కోనపరెడ్డి పల్లి గ్రామం నందు ప్రతి సంవత్సరం జరుపు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం కూడా ఘనంగా జరుపుకున్నారు. ఈరోజు ఉదయం శ్రీ సీతారాముని కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాత్రికి భజనలు, కోలాటాలు వాయిద్యాలతో శ్రీ సీతారాముల ఊరేగింపుగా ప్రతి ఇంటికి బయలుదేరి ఊరేగింపు చేసి శ్రీరామనవమి ఉత్సవాలను ముగించారు ఈ కార్యక్రమంలో బాబు, తాతయ్య, గురుస్వామి, జయచంద్ర, రామ్మూర్తి, లోకనాథం, సుబ్రహ్మణ్యం, రమేష్, గోవిందు, నారాయణస్వామి, ద్వారక, కిషోర్, లీల కుమార్, వెంకటరమణ, అనిల్, ధనలక్ష్మి, యమునా, సుజాత, నిర్మల, అంబిక, తేజ, మేఘన గ్రామ పెద్దలు, గ్రామ యూత్ మరియు మహిళలు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కళ్యాణ వైభోగం... శ్రీ సీతారాముల కళ్యాణం



నరసాపురం, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : శ్రీరామనవమి సందర్భంగా గురువారం నరసాపురం పట్టణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. పట్టణంలోని ఏ వీధిలోకి వెల్లినా రామాలయాలు శ్రీ సీతారాముల కల్యాణ శోభతో వేదమంత్రాల ఘోషతో జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తాయి. పట్టణంలోని ప్రధాన రామాలయాలుగా పేరుగాంచిన కుమ్మరవీధి కోదండ రామాలయం, శిద్దానివారివీధి శ్రీ తారక రామాలయం, వై.ఎన్ కళాశాల వీధి, శనివారపు పేట, కోటవద్ద పాలెం, మాధవయ్య పాలెం, అధికారి వారి వీధి, అంకాని వారి వీధి, టైలర్ పేట, జోశ్యుల వారి వీధి, కొప్పినీడివారి వీధి తదితర రామాలయాలలో ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చలువ పందిళ్లలో వేద పండితుల పర్యవేక్షణలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక శిద్దానివారి వీధిలో కొలువైయున్న శ్రీ తారక రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. శిద్ధాని రాజభాస్కర్ (బాబులు), పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు సతీష్ శిష్య బృందం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకను అత్యంత వైభవంగా, కమనీయంగా నిర్వహించారు. భక్తజనులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కళ్యాణ వేడుకను కనులారా వీక్షించి తరించి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజలు ఈ కళ్యాణ మహోత్సవ వేడుకను కనులారా వీక్షించి ఆ శ్రీరామచంద్రుని దర్శించుకుని తరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తజనులకు స్వామివారి పానకం, తీర్థ ప్రసాదాల్ను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నరసరావుపేటలో అంబరాన్నంటిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 30 (ప్రజా పాలన ప్రతినిధి): 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకుని 42వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా పట్టణంలో 'నల్లపాటి ఆర్మీ' నేతృత్వంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా అరండల్ పేటలోని ఎన్.సి.వి కార్యాలయం వద్ద జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట నియోజకవర్గ నాయకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము) పాల్గొని కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్ల వైసీపీ అరాచక పాలన చూసిన తర్వాత ప్రజల్లో గొప్ప మార్పు వచ్చిందన్నారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే దీనికి నిదర్శనమన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తెలుగుదేశంపార్టీ తప్పక మళ్ళీ అధికారంలోకి రావాలనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ 160 సీట్లు సాధించి విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతను తెలిపే విధంగా ప్లకార్డులతో కూడిన సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎన్.సి.వి కార్యాలయం వద్ద నుండి కార్యకర్తలు, నల్లపాటి ఆర్మీ బృందంతో కలిసి సైకిల్ తొక్కుతూ పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్.జి.వో కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పెద్దచెరువు, సత్తెనపల్లి వినాయక గుడి సర్కిల్, మల్లమ్మ సెంటర్ మీదుగా సైకిల్ ర్యాలీతో గడియార స్తంభం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం, మదర్ థెరీసా ఆసుపత్రి దరి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి.. తిరిగి ఎన్.సి.వి కార్యాలయానికి చేరుకున్నారు.ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉత్సాహవంతంగా పాల్గొని, వినూత్న రీతిలో సైకిల్ ర్యాలీ ఏర్పాట్లు చేసిన నల్లపాటి ఆర్మీ సభ్యుల కృషిని రాము అభినందించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ఆహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా రహదారి భద్రత కమిటీ చర్యలు తీసుకోవాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 30. (ప్రజా పాలన ప్రతి నిది.): పల్నాడు జిల్లా కలెక్టర్ అధ్యక్షత న బుధవారం కలెక్టర్ సమావేశమందిరం లో పల్నాడు జిల్లా రహదారి భద్రత సమావేశం జరిగింది. ఈ సమావేశం లో స్వచ్ఛందసంస్థ ల తరుపున రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా రహదారి భద్రత కమిటీ చర్యలు తీసుకోవాలి అని ముఖ్యగా సుప్రీంకోర్టు రోడ్డు సేఫ్టీ కమిటీ సూచనలు అమలు పరచటానికి దానికి సంబందించిన రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎమర్జెన్సీ, ఎన్ఫోర్స్మెంట్ అనే ముఖ్య అంశాలపై చర్చించి తగు ఆదేశాలు జారీ చేయాలి అని సూచించారు. ఈ యొక్క కమిటీ ద్వారానే రోడ్డు ఆక్రమణలు తొలగించడం, విగ్రహాలు అనుమతులు, రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ యన్. జి. ఓ ల ద్వారానే ఏర్పాటు తదితర అంశాల అనుమతులు ఇవ్వడం కోసమే తగు ప్రొసీడింగ్స్ ఇవ్వాలి అని రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ గారికి సూచనలు చేసాము అని తెలిపారు.దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చాము అని తెలిపారు.

## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ శి వారు ప్రాంతం అనాసాగరంలో ఓపెన్ జిమ్ ను స్థానిక శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారురూ.6.5 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ కు డా"వై. యస్.ఆర్ వి.యం.రంగా ఓపెన్ జిమ్ గా నామకర ణం చేశారు అనంతరం సాధారణ నిధులు రూ.5 లక్ష ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు -యు వకులు అందరూ వినియోగించుకునేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేశాం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు శరీరానికి కావలసిన వ్యాయామాలు చేసుకో వడానికి జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహ మ్మ ద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ లు మాడుగుల నాగ రత్నమ్మ, ఓర్సు చిన్ని, కృపారావు, ఆవుల విజయ్, మున్నాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ కరపత్ర ఆవిష్కరణ



పల్నాడు జిల్లా. వినుకొండ. మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి ): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 4న విజయవాడ నగరాలు ముట్టడి చేస్తాం మని ఎమ్మార్పీఎస్ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి చిలుకూరి నాగరాజు మాదిగ అన్నారు. వినుకొండ నియోజకవర్గం లోని ఈ పురం మండలం ముప్పాళ్ళ గ్రామంలో కరపత్రం ని ఆవిష్కరించారు. ఈనెల 31న కలెక్టరేట్ల ముందు,ఏప్రిల్ 3న బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు ఈ సందర్భంగా వినుకొండ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చిరుగురి నాగరాజు మాదిగ మాట్లాడుతూ బస్తీలో ఉన్న ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ ఎస్సీ వర్గీకరణపై బిజెపి మోసాన్ని ఎండగడుతూ ఎమ్మార్పీఎస్ ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామన్న బిజెపి దాదాపు తొమ్మిది సంవత్సరాలైనా వర్గీకరణ చేయకుండా మాదిగ మరియు ఉప కులాల మోసం చేస్తుందని అన్నారు. ప్రజలకు బిజెపి చేస్తున్న నమ్మకద్రోహాన్ని తెలుపుతూ మహా ధర్నాను విజయవంతం చేయాలని చిరుగురి నాగరాజు మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ చేయకుండా బిజెపి నాయకులు ఓట్ల కోసం మన వాడల్లోకి వస్తే వారికి తగిన బుద్ధి చెప్పి తరిమికొట్టలని వివరించడం జరిగింది. ఈ సమావేశంలో జర చిన్న యేసు మాదిగ, లిగద్దల చిన్న సూరయ్య , భవనవాసి పెద్ద కోటేశ్వరరావు మాదిగ , నూనె రాంబాబు మాదిగ , గుజ్జర్ల పూడి అబ్రహం మాదిగ , భవానివాసి చంద్రశేఖర రావు మాదిగ, కట్టినపూడి చిన్నా మాదిగ , సిద్ధ మల్లేశ్వర మాదిగ , వేముల నాగేశ్వరరావు మాదిగ మాదిగ విద్యార్థులు మాదిగ పెద్దలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో సీతారాములు కళ్యాణ మహోత్సవంలోమాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





జగ్గయ్యపేట మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ శివారు బలుసుపాడు గ్రామంలో ఉన్న శ్రీ గురుదావ్ ఆశ్రమంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య హాజరై ప్రజలందరికీ నవమి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్బంగా తాతయ్య మాట్లాడుతూశ్రీరామచంద్రుడి ఆ దర్శాలతో యువతరం నవభారత నిర్మాణంలో భాగ స్వాములు కావాలన్నారుఆదర్శ వ్యక్తిత్వంతో పురు షోత్తముడైన శ్రీరాముని జీవితం భారతీయులందరికీ ఆదర్శంఆయన చూపించిన ధర్మ మార్గం వైపు మన ల్ని నడిపిస్తూమన కుటుంబం సమాజం దేశం పట్ల మ న కర్తవ్యాలను బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవంఅ న్నారుఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ దేశం పట్ల మన ధర్మం పట్ల గౌరవాన్ని కలిగిఉంటూమన కర్తవ్యా లు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా శ్రీరాముడు చూపించిన మార్గంలో ముందుకె ళ్లాలని అన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 30 ప్రజా పాలన ప్రతినిధి శ్రీరామన వమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పట్టణంలో ఏర్పా టు చేసిన మండపంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారుఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ బాయ్స్ కి అదనపు చార్జీలు ఇవ్వనవసరం లేదు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు నిత్యవసర వస్తువుల్లో భాగంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్ కి అదనపు చార్జీలు ఇవ్వనవసరం లేదని అమ్మ సాయి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ కార్యాలయం నుంచి ఐదు కిలోమీటర్ల లోపల పరిసర ప్రాంత ప్రజలు గ్యాస్ డెలివరీ బాయ్ కి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు. గృహ సంబంధించిన గ్యాస్ సిలిండర్ ధర రూ.11, వందల 31 రూ.50 పైసలు ప్రజలకు అందజేస్తున్నారని డెలివరీ బాయ్ కి సంబంధించిన కమిషన్ లోనే గ్యాస్ కంపెనీలు బాయ్స్ చెల్లించవలసిన అవసరం ఉందన్నారు. అలాగే కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడవలసిన స్థానాల్లో హోటల్స్ యజమాన్యం గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ సిలిండర్ ను వాడుతున్నారని వారిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి హోటల్స్ పై దాడులు నిర్వహించి అక్రమంగా వ్యాపారం సాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంఘీభావసభను అడ్డుకోవడం దారుణం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట మార్చ్30: దళితుల సంఘీభావ సభను అడ్డుకోవడం దారుణమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో నూకాలమ్మ జాతరలో ఒక దళిత యువకుడిని అతి దారుణంగా కొట్టి పీక కోసి చంపినారు దళితవాడలో ప్రవేశించి చాలామందిని గాయపరిచినారు వారికి సంఘీభావంగా దళిత సంఘాలన్నీ చలో శృంగవృక్షం పిలుపునిచ్చినారు దళిత సంఘాల నాయకులు ఆ సభకు ఎల్లకుండా ముందస్తుగా హౌస్ అరెస్టు చేసినారు రైలు మీద వచ్చిన వారిని అరెస్టు చేసి అన్నవరం పోలీస్ స్టేషన్లో పెట్టినారు ఈరోజు ప్రభుత్వ విధానం దళితులను చంపేస్తారు మీరు ఎవరు నోరెత్తకండి చంపితే చంపించుకోండి అంతేగాని రోడ్డెక్కి సభలు జరపకూడదని పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు వారైనా పూర్తి న్యాయం చేస్తున్నారంటే అది లేదు అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని అతి దారుణంగా కొట్టి చంపి ఇంటికి డోర్ డెలివరీ చేసినారు ఇప్పటికే వెనకాతల ఎంత మంది ఉన్నది కప్పుబుచ్చినారు ఆ విషయంలో కూడా ఉద్యమాలు అనిసివేసినారు ఈరోజు న నడింపల్లి రాము ను అగ్ర కులస్తులు అందరూ కొట్టి చంపితే సంఘీభావానికి వెళ్లకుండా పోలీసులతో అడ్డుకుంటున్నారు దళితుల నోళ్లను నొక్కేస్తున్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉంది అంటే కోర్టులో ఎన్నో కేసులు ఇప్పటికీ పెండింగ్లోనే ఉన్నవి గత ఆరు సంవత్సరాల క్రితం నమోదైనటువంటి కేసులు ఇప్పటికే బెంచ్ మీదకి రావడం లేదు దళితుల పట్ల అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల తోటి దళిత ఉద్యమాలను ఆపలేరని దళితుల సత్తా ఏమిటో చూపిస్తామని పులి ప్రసాద్ అన్నారు

## రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యుడిగా సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు: కాంగ్రెస్




శ్రీకాలహస్తి ప్రజాపాలన న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అధినేత, ఎంపీ రాహుల్ గాంధీ పై లోక్ సభ సభ్యత్వానికి అనర్హత వేటు వేయడం దేశ చరిత్రలోనే చీకటి అధ్యాయం అని ఆ పార్టీ పిసిసి రాష్ట్ర కార్యదర్శి యార్లపల్లి గోపి, పీసీసీ ప్రతినిధులు పీ. శ్రీనివాసులు రెడ్డి. రావణ. పేర్కొన్నారు.రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం నిరసిస్తూ తిరుపతి జిల్లా కాళహస్తి టౌన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ సారద్యంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీపై వేటు వేశారని విమర్శించారు. కోర్టు తీర్పు పై అప్పులకు వెళ్లేందుకు నెలరోజులు గడువు ఉన్నా కూడా గంటల్లోనే లోక్సభ సభ్యత్వం పై అనర్హత వేసి, దుర్మార్గపు చర్యకి బిజెపి పూనుకుందని విమర్శించారు రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ, లక్షల కోట్లరూపాయలు సంపదను అదానికి దోచి పెడుతున్న మోదిని నిలదీస్తున్నందుకు సహించలేని బీజేపీ అనైతిక చర్యలకు పాల్పడిందన్నారు. దేశంలో మోడీ ప్రభ రోజుకు తగ్గిపోయి, రాహుల్ గాంధీ ఇమేజ్ పెరిగిపోతుండడంతో, పార్లమెంట్లో రాహుల్ గాంధీ లేకుండా చేయాలని అక్రమ కేసులు మోపి లోక్సభలో కాలు పెట్టనీయకుండా చేశారని ఆరోపించారు.దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలు , భావ ప్రకటన స్వేచ్ఛతో పాటు , పార్లమెంటరీ సాంప్రదాయాలను హరిస్తోందన్నారు.ఈ దేశంలో అందరికీ రాజకీయ బిక్ష పెట్టిన కుటుంభం గాంధీ కుటుంబం అని తెలిపారు రాబోయే 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని, భారతదేశానికి మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. నరేంద్రబాబు. సమీరుల్లా .వెంకటేష్ గౌడ్. శ్రీహరి. చినయ.మని.కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





కంచికచర్ల మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధిశ్రీ సీతారా మచంద్రుల చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖసంతో షాలతో జీవించాలని పలువురు నేతలు పేర్కొన్నారు మండలం పరిధిలోని కీసర గ్రామం నందుగల శ్రీ ఆంజ నేయ దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి సంద ర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుక లు బుధవారం ఘనంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రుల దీవెనలతో ప్రజలంతా సుఖసంతో షాలతో ఆరోగ్యం జీవించి తమతమ వ్యాపారంలు వ్యవసాయంలో పాటలు సకాలంలో చేతికి వచ్చి సం తోషంగా ఉండాలన్నారు తదనంతరం మూడు వేల మంది కి అన్నదానం కార్యక్రమం గావించారు ఈ కా ర్య క్రమంలో పరిటాల.రాము, యర్రగొర్ల.రామకృష్ణ, రామిరెడ్డి.నరసిహరావు, బెల్లంకొండ. కొండలరావు, పరిటాల.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధం ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం



శ్రీకాళహస్తి ప్రజాపాలనన్యూస్ :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు అనుబంధమైన ఆలయము శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా దేవస్థానం నిర్మించింది ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ సీతారాముల వారికి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు తీసుకువచ్చి విశేషమైన అలంకరణ నిర్వహించి నెహ్రూ వీధిలో వేదిక ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికపై శ్రీ సీతారాములు వారిని విగ్రహాలను ఏర్పాటు చేశారు అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కె.విసాగర్ బాబు .దంపతులు ఆధ్వర్యంలోలి శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో అతి వైభవంగా దేవస్థానం నిర్వహించింది. పాలకమండలి చైర్మన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎప్పుడు లేని విధంగా శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో నెహ్రూ వీధిలో వెలసిన పద్దెర్లు వేసి శ్రీ సీతారాముల వారి అలంకరణ చేసి మహా అద్భుతంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది ఈ కళ్యాణోత్సవం ఉత్సవాన్ని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఎంతో సంతోషంగా వీక్షించారు ప్రారంభం నుంచి కళ్యాణం ఘట్టం పూర్తి అయ్యేంతవరకు ఆనందంగా వీక్షించారు అదే విధంగా స్వామివారి తలంబ్రాలు, పసుపు దారం భక్తులులు ఇవ్వడం జరిగింది. గతంలో కనీసం 50 మంది కూడా కళ్యాణోత్సవం వీక్షించేవారు కాదు ఇదే మార్గాన్ని రాబోయే రోజుల్లో కూడా విభవంగా నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలియజేశారు భక్తులందరూ కూడా స్వామి వారి ప్రసాదం పానకం, వడపప్పు, కజయం, పులిహోర,దద్దోజనం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. దేవస్థానం ఈవో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జరిగిందని శ్రీకాళహస్తి వాస్తవ్యులు చెప్తున్నారు ఇప్పుడు ఇంత వైభవం జరగడానికి పాలక మండలి కారణం ఈ విధంగా భక్తులు అందరూ రావడం చాలా సంతోషంగా ఉంది తెలియజేశారు. ఈ కళ్యాణోత్సవం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కె.విసాగర్ బాబు .దంపతులు మరియు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి కుమార్తె బియ్యపు పవిత్ర పాల్గొన్నారు. మరియు పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, శ్రీదేవి, దేవస్థాన అధికారులు ఏ ఈ ఓ లోకేష్ రెడ్డి, సూపర్డెంట్ నాగభూషణం,ఏఈ కిషోర్, టెంపుల్ ఇన్స్పెక్టర్, హరి యాదవ్, సబ్ టెంపుల్స్ ఇంచార్జ్ లక్ష్మయ్య, దేవస్థాన సిబ్బంది హరికృష్ణ, సుదర్శన్ రెడ్డి, రజిని ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, వేద పండితులు బాల సుబ్రహ్మణ్యం, ఆంజనేయ శర్మ,పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, ఆనంద్ గుప్తా, భాస్కర్ రెడ్డి, కుమార్, మురళి,హరి నాయుడు సెన్నేరు కుప్పం శేఖర్, కంట ఉదయ్, వెంకటసుబ్బయ్య, పసాల కుమార్, బాల గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## 5 నుంచి ఇంటింటికి బొజ్జల

శ్రీకాళహస్తి- ప్రజాపాలన::ఇంటింటికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కార్యక్రమం ఏప్రిల్ 5వ తేది నుంచి తొట్టంబేడు మండలంలోని చిన్న సింగమాల గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభం అవుతుందని టీడీపీ శ్రేణులు తెలిపాయి.వాస్తవానికి ఏప్రిల్ 3వ తేది నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కావాల్సి వుంది.కానీ కొన్ని కారణాలతో ఎప్రిల్ 5 వ తేదీ నుంచి ప్రారంభించనున్నారని సమాచారం.అందువల్ల టీడీపీ కార్యకర్తలు,నాయకులు ఈ విషయం గమనించి ఏప్రిల్ 5వ తేది తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ అధ్యక్షులు విజయకుమార్ పిలుపునిచ్చారు.

## ప్రేమ,త్యాగం,క్షమాగుణం, దయ...యేసు క్రీస్తు బోధనలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 30 (ప్రజా పాలన ప్రతినిధి. ):బియేసు క్రీస్తు మార్గం సకల మానవాళికి అనుసరణీయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.రావిపాడు గ్రామం నుండి కనపర్తి బాల యేసు గుడి దాకా క్రైస్తవ సోదరులు శిలువ మార్గం పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....ప్రేమ,కరుణ,దయ,క్షమాగుణం,త్యాగం,సహనం యేసు క్రీస్తు బోధనలు వీటిని ప్రజలంతా పాటిస్తే సమాజంలో అశాంతి,అల్లర్లకు తావుండదు అన్నారు.నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటను ప్రజలంతా పాటించాలి అన్నారు.ఈస్టర్ పండుగ సంధర్బంగా ప్రతి ఏటా క్రైస్తవ సోదరులు భక్తి, శ్రద్దలతో ఉ పవాస ప్రార్ధనలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు.క్రీస్తు ప్రేమ,ఆశీర్వాదాలు ప్రజల పై ఎల్లప్పుడు ఉండాలని డా.చదలవాడ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలు



రేణిగుంట ప్రజాపాలన ప్రతినిధి:రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి దేవాలయమును దర్శించుకున్న రేణిగుంట మండల వైఎస్సార్ సీపీ ఇన్చార్జి బియ్యపు పవిత్ర రెడ్డి. గుత్తి వారి పల్లి గ్రామ సర్పంచ్ మంజుల ఆహ్వానం పలికి స్వామివారి ఆశీర్వచనాలు అనుగ్రహాలను పొంది దర్శనం అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ,ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్య, సర్పంచ్ మంజుల, సింగల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి, ధనంజయ రెడ్డి, దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి మొదలగు వారు స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీరామ నవమి శోభాయత్ర బైక్ ర్యాలీ



ప్రజాపాలన ప్రతినిధికొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు శ్రీరామ నవమి సందర్భంగా రాజమహేంద్రవరం శ్రీరామ నవమి శోభాయత్ర లో భాగంగా కొవ్వూరు మేరక వీధి నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ గా బయలుదేరి జై శ్రీరామ్ నామములతో కొవ్వూరు పట్టణం మారుమ్రోగింది, మరీ ముఖ్యంగా యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు..

## శ్రీరామ శోభయాత్ర లో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన జనసేన పార్టీ



మచిలీపట్నం ప్రజాపాలన మార్చి 30 :శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీరామ శోభయాత్ర లో పాల్గొను భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ బండి రామకృష్ణ మాట్లాడుతూ శ్రీరాముడు ఆదర్శ పురుషుడని రామాలయం లేని గ్రామం భారతదేశంలో లేవని తండ్రి మాట జవదాటని తనయుడుగా త్యాగమూర్తిగా ప్రజారంజకమైన పరిపాలన చేసిన మహనీయుడని అన్నారు. శ్రీరాముని చరిత్ర యువతకు ఆదర్శం కావాలని గురువులను గౌరవించడం తల్లిదండ్రులను ప్రేమించడం సోదరులను తండ్రి వలె ఆదరించడం శ్రీరామచంద్రమూర్తి యొక్క గొప్ప సుగుణాలని రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, తిమోతి, జన్ను నాగరాజు, వంపు గడవల చౌదరి ,దాదా,వాసు,మీరా,గుణ్ణం వాసు,సోమేశ్,రాజేష్ రమణ,శ్రీనివాస్,చంటి, సుదర్శన్, రామ్ జ్యోతి,పవన్, నరసింహ మైఖేల్ వీర మహిళలు లక్ష్మి ఉ షారాణి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

2013లో ఒక బ్యారెల్ ముడి చమురు ధర 110 డాలర్లు ఉన్నప్పుడు, దేశంలో లీటర్ పెట్రోల్ రేటు కేవలం 76 రూపాయలు. కానీ నేడు బ్యారెల్ ముడిచమురు రేటు దాదాపు సగం పడిపోయినా.. అంటే 66 డాలర్లకు తగ్గినా, ప్రస్తుతం పెట్రోల్ ధర లీటర్ కు 110 రూపాయలు ఉండడమే ఇందుకు నిదర్శనమన్నారు. . అందుకే దేశంలో పెట్రోల్ ధరల పెంపునకు కారణం ముడిచమురు కాదని, మోడీ నిర్ణయించిన చమురు ధరలేనని మనం గతంలో చెప్పిన మాటలు అక్షర సత్యాలని మరోసారి రుజువైందన్నారు. కేవలం ముడి చమురును ఒక బూచిగా చూపించి తన కార్పొరేట్ మిత్రుల ఖజానాను లాభాలతో నింపేందుకు మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ ముడి చమురులు ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా దేశంలో పెట్రోల్ ధరను అమాంతం పెంచుకుంటూ పోతుందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల దేశంలోని పేద, సామాన్య మధ్యతరగతి ప్రజానీకం ధరల భారంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతోందన్నారు. 2014 నుంచి ఇప్పటిదాకా దాదాపు 45% పైగా పెట్రో ధరల పెంపు వల్ల సరుకు రవాణా భారమై, సామాన్యుడు కొనుగోలు చేసే ప్రతి సరుకు ధర భారీగా పెరిగిందన్నారు కేటీఆర్. నిత్యావసర వస్తువులు, కూరగాయల నుంచి మొదలుకొని పప్పు ఉప్పు వరకు అన్ని రకాల ప్రాథమిక అవసరాల ధరలు ఆకాశాన్ని అంటాయని విమర్శించారు. భారీగా పెరిగిన డీజిల్ ధరల వలన ప్రజా రవాణా వ్యవస్థ సంక్షోభం అంచున చేరుతోందన్నారు. దీంతో అన్ని రాష్ట్రాల్లో ప్రజా రవాణా చార్జీలను పెంచాల్సిన అనివార్య పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సృష్టించిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల గత 45 సంవత్సరాలలో ఎప్పుడు లేనంత ద్రవ్యోల్బనం దేశాన్ని పట్టిపీడిస్తోందని విమర్శించారు కేటీఆర్.మరోవైపు తెలంగాణ లాంటి రాష్ట్రాలు 2014 నుంచి ఒక్క రూపాయి వ్యాట్ ను పెంచకున్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం సెస్సుల పేరుతో 30 లక్షల కోట్లకు పైగా ప్రజల నుంచి కొల్లగొట్టిందని ఆరోపించారు. కానీ ఈ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైకి నెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు.ఈ ధరల పెరుగుదల అంశం పార్లమెంటులో చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. అయితే దేశ ప్రజలు మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ పెట్రో దోపిడీని గమనిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ దోపిడీని ఆపాలని.. లేకుంటే ప్రజల చేతిలో కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు కేటీఆర్.

## పెరుగు ప్యాకెట్ల పేరును 'దహీ'గా మార్చాలంటూ కేంద్ర సంస్థ ఆదేశం..

### హిందీని రుద్దడంపై మండిపడిన స్టాలిన్

(మొదటి పేజీ తరువాయి)

పెరుగు ప్యాకెట్లను కూడా స్థానిక భాషల్లో కాకుండా హిందీలో లేబుల్ చేయాలంటూ నిర్దేశించే స్థాయికి చేరడం బలవంతంగా హిందీని విధించడమేనని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మాతృభాషలను నిర్వీర్యం, నిర్లక్ష్యం చేసేవారిని దక్షిణాది నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తామని ట్విట్టర్‌లో హెచ్చరించారు.మరోవైపు కేంద్ర ఫుడ్ సేఫ్టీ సంస్థ జారీ చేసిన ఈ ఉత్తర్వును తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై కూడా తప్పుపట్టారు. స్థానిక భాషలకు వ్యతిరేకంగా ఉన్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాసిన ఒక లేఖలో కోరారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన పాల ఉ త్పత్తిదారులు, పాల సంఘాలు కూడా దీనిపై తీవ్రంగా మండిపడ్డాయి. పెరుగును స్థానిక భాషలోనే పేర్కొంటామని 'దహీ'గా హిందీలో లేబుల్స్‌పై ముద్రించబోమని స్పష్టం చేశాయి.

## వేడుకగా భద్రాద్రి రాముని కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

**కల్యాణతంతు సాగిందిలా..**

తొలుత భద్రాద్రి రామునికి దేవాలయంలో ధ్రువమూర్తుల కల్యాణం చేశారు. తరువాత మంగళవాయిద్యాలు మార్మోగు తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల మధ్య పల్లకీలో కల్యాణ మండపానికి స్వామివారు తరలివచ్చారు. ముందుగా తిరుకల్యాణానికి సంకల్పం చేసి సర్వ విఘ్నాన శాంతి కోసం విశ్వక్సేన పూజ నిర్వహించారు. విష్ణు సంబంధమైన అన్ని పూజా శుభ కార్యక్రమాలకు విశ్వక్సేణుడి పూజ చేయడం ఆనవాయితీ. ఈ తంతు జరిగాక పుణ్యహవచనం చేశారు. మంత్ర పూజల్లో కల్యాణానికి వినియోగించే సకల సామాగ్రికి ప్రోక్షణ చేశారు. మంగళవాయిద్యాలు మార్మోగుతుం డగా.. వేదమంత్రాల మధ్య అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఇది శుభలగ్నం. ఆ తరువాత జరిగే మాంగళ్య పూజలో మంగళసూత్రంతో ముగ్గురు అమ్మవార్లను ఆవాహనం చేశారు. జనకమహారాజు, దశరథమహారాజు తరఫున చేయించిన రెండు మంగళసూత్రాలతోపాటు భక్తరామదాసు సీతమ్మకు చేయించిన మరొక మంగళసూత్రం కలిపి మూడు సూత్రాలతో మాంగళ్యధారణ గావించారు. స్వామివారికి పచ్చల పతకం, సీతమ్మకు చింతాకు పతకం, లక్ష్మణస్వామికి రామమాడలు అలంకరించి మదుపర్కం సమర్పించారు. మంగళధారణ సమయంలో శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ భక్తులు ఉచ్ఛస్తుంటే మిథిలా ప్రాంగణమంతా రామనామమయమైంది. సీతారాముల కల్యాణ వేడుకకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు న్యాయమూర్తి నవీన్ రావు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు హాజరయ్యారు

## బిల్లుపాడులో ఘనంగా రాములోరి కళ్యాణం..

### అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, మార్చి 30 (ప్రజాపాలన న్యూస్): శ్రీరామనవమి వేడుకలను తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జక్కంపూడి వీరభద్రరావు, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం ఆధ్వర్యంలో వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళ్యాణానికి పీటలపై రుద్రాక్ష నందకిషోర్, మయూరి దంపతులు పీటలపై కూర్చున్నారు. వందలాది మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్, నాయకులు ఇంజం కృష్ణార్జునరావు, కేతినేని చలపతిరావు, గ్రామస్తులు అధిక సంఖ్య అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన కోఆప్షన్ సభ్యులు ఈసూబ్ దంపతులు



తల్లాడ, మార్చి 30 (ప్రజా పాలన న్యూస్):తల్లాడలోని వెలుగు ఆఫీస్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం సీతారాముల కళ్యాణం జరగనుంది. ఈ కల్యాణానికి తల్లాడ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. ఈసుబ్, హాపిజా దంపతులు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. ప్రతి ఏడాది ఇచ్చే విధంగా ఈసారి కూడా వారు పట్టు వస్త్రాలను, తలంబ్రాలు సమర్పించారు. మేళ్ళ తాళాలు, డబ్బు వాయిద్యాలతో తీసుకెళ్లి దేవాలయంలో సమర్పించారు. హిందూ, ముస్లిం భాయి భాయి అంటూ ఐక్యతకు ప్రత్యేకంగా వారు తలంబ్రాలను తీసుకెళ్లారు. కార్యక్రమంలో. సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి.. మాజీ ఉపసర్పంచ్ ఏమి చెట్టి వెంకటేశ్వరావు. రాయల నరసరావు. నరాల గోపాల్ రెడ్డి నరాల వెంకటేశ్వర్ రెడ్డి జములా రెడ్డి. సమ్మెట రామకృష్ణ . గుండ్లరాఘవ. అప్పి రెడ్డి. దగ్గుల రాము. ఎస్ కే రఫీ. పఠాన్ జానీ. హక్కుల ప్రభాకర్ రెడ్డి ఈలపోలు వెంకట్ మొక్క ఉపేందర్ పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి) : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్లో పలు ఆలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతాపూర్లోని పలు ఆలయాలు శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం, శ్రీనగర్ కాలనీలోని కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి హనుమాన్ దేవాలయంలో, బాలకృష్ణ నగర్లోని కాలనీ కమిటీ నిర్వహించినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఇందిరా నగర్లోని దేవాలయ కమిటీ నిర్వహించినటువంటి రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, సీతారాముల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు వెంకట్రావు, రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, సంకూరి కుమారస్వామి, వేముల వెంకట్ రెడ్డి, కొంద కృష్ణమూర్తి,ఎలిటం నరసింహారెడ్డి, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, పడిగం నగేష్, పరి శ్రీనివాస్, రాము, ఓంకార్, నేరేడు రమేష్, జక్కా పర్వతాలు, కీర్తి, వీణ రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలు



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 30 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం అనాజ్ పూర్ గ్రామంలోని గాయత్రినగర్ నందు గల శ్రీసాయిబాబా మందిర్ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి..లాస్య రెడ్డి దంపతులు...అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు.. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం ని తిలకించడం జరిగింది.

## దుబాయ్ గోల్డ్ సౌక్‌లో మలబార్ గోల్డ్ డైమండ్స్ అంతర్జాతీయ నూతన స్టోర్ ప్రారంభం




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రపంచ వ్యాప్తంగా 310కి పైగా ఔట్‌లెట్‌ల విస్తృతమైన రిటైల్ నెట్‌వర్క్‌తో ప్రపంచవ్యాప్తంగా 6వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్, అంతర్జాతీయ కార్యకలాపాల యొక్క సరికొత్త గ్లోబల్ బేస్, మలబార్‌ను ఆవిష్కరించింది . దీరా, దుబాయ్‌లోని దుబాయ్ గోల్డ్ సౌక్‌లో ఇంటర్నేషనల్ హబ్ లో గత బుధవారం క్యాబినెట్ సభ్యుడు, యు ఎ ఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ ప్రారంభించారు . ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్, ఎం పి అహమ్మద్ మాట్లాడుతూ "దుబాయ్‌లో ఎం-ఐ హెచ్ స్థాపనతో, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్‌గా ఉండాలనే తమ కలకి ఒక అడుగు ముందుకు వేశామన్నారు . కొత్త మార్కెట్‌లను జయించడానికి, ఇప్పటికే ఉన్న మార్కెట్‌లలో తమ ఉనికిని బలోపేతం చేయడానికి తమ కార్యకలాపాలను పెంచే విజన్ 2030 లక్ష్యం యొక్క స్టెప్ స్టోన్‌గా ఈ కొత్త సౌకర్యం సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ విశ్వసనీయ కస్టమర్‌లకు ఆదర్శప్రాయమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందించి 30 సంవత్సరాలను జరుపుకుంటున్న సందర్భంగా, నాణ్యత, పరిపూర్ణత, సేవ పట్ల మా అంకితభావం మమ్మల్ని ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల రిటైలర్‌గా నిలబెట్టిందని తెలిపారు. మాతో పాటుగా నిలబడి, బ్రాండ్‌ను కొత్త శిఖరాలకు చేర్చడంలో సహకరించిన మా వాటాదారులకు – కస్టమర్‌లు, ఉద్యోగులు, సహచరులు, వాటాదారులు, అధికారులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ షామ్‌లాల్ అహమ్మద్ మాట్లాడుతూ, "మలబార్ ఇంటర్నేషనల్ హబ్ ప్రారంభం నిజంగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్‌కు చారిత్రాత్మక సందర్భం. ఈ ప్రారంభోత్సవం మా బ్రాండ్ 30 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగినందుకు గర్వం, సంతోషం కూడా ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఒప్పందాన్ని అమలు చేయడంలో ముఖ్య అతిథి, హెచ్‌ఈ అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ, అతని బృందం పోషించిన కీలక పాత్రను పరిగణనలోకి తీసుకుంటే , అతను తమ కోసం తమ కొత్త గ్లోబల్ హబ్ తలుపులు తెరవడం ప్రతీకాత్మకమైన మరియు శుభసూచకమైన సంజ్ఞ అన్నారు. అంతర్జాతీయ ఆభరణాల వ్యాపారంలో తమకు చేరువ కావడానికి యు ఎ ఈ ప్రభుత్వం, ఇతర కీలక వాటాదారులతో సన్నిహితంగా పని చేయడానికి తాము ఎదురుచూస్తున్నామని వైస్ చైర్మన్ అబ్దుల్ సలామ్ కెపి అన్నారు.

## హనుమాన్ దేవాలయ ఆవరణంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవం



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్ : షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది రామనామ స్మరణతో మారుమోగిన దేవాలయ ప్రాంగణం ఆకాశమంత పందిరి భూదేవంత మండపం శ్రీరామ జయ రామ జయ జయ రామ అని భక్తుల హర్షధ్వానాల నడుమ పండితుల వేద మంత్రోచ్చారణలు మంగళ వాద్యాల ప్రతిధ్వనుల మధ్య రంగారెడ్డి జిల్లా చేవెళ్ల షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో హనుమాన్ దేవాలయ ఆవరణంలో అభిజిత్ ముహూర్తాన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత కళ్యాణ రామునికి దేవాలయంలో ధ్రువమూర్తుల కల్యాణం చేశారు తరువాత మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా భక్తుల జయజయ ధ్వానాల మధ్య పల్లకీలో కల్యాణ మండపానికి స్వామివారు తరలివచ్చారు ముందుగా తిరుకల్యాణానికి సంకల్పం చేసి సర్వ విఘ్నాన శాంతి కోసం విశ్వక్సేన పూజ నిర్వహించారు విష్ణు సంబంధమైన అన్ని పూజా శుభ కార్యక్రమాలకు విశ్వక్సేణుడి పూజ చేయడం ఆనవాయితీ ఈ తంతు జరిగాక పుణ్యహావచనం చేశారు మంత్ర పూజల్లో కల్యాణానికి వినియోగించే సకల సామాగ్రికి ప్రోక్షణ చేశారు. మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా లివేదమంత్రాల మధ్య అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఇది శుభలగ్నం ఆ తరువాత జరిగే మాంగళ్య పూజలో మంగళసూత్రంతో మాంగళ్యధారణ గావించారు. మంగళధారణ సమయంలో శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ భక్తులు ఉచ్ఛస్తుంటే మిథిలా ప్రాంగణమంతా రామనామమయమైంది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు మహిళలు యువతీ యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



బోనకల్, మార్చి 30 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని బోనకల్ , చిన్నబీరువల్లి గ్రామాల్లో శ్రీ సీతారాములు వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరి మీదా ఉండాలి అని కోరారు. అనంతరం బొనకల్ లోని ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో బోనకల్ వైస్ సర్పంచ్ రాఘవ, చిన్నబీరువల్లి గ్రామ ఎంపిటిసి చంద్ర శ్రీలక్ష్మి కిరణ్, కోయినేని ప్రదీప్, చంద్ర వెంకటరావు, బంధం తిరుపతిరావు , గాలి శ్రీనివాసరావు, గాలి రాము, యారగాని సైదులు, గంగుల పుల్లయ్య , పర్చగాని శ్రీను, మరీదు శ్రీకాంత్ , మరీదు రాము, యార్లగడ్డ ధర్మ , మాచర్ల పవన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేఘ శ్రీ హాస్పిటల్స్ లో వైద్య సేవలు పొందిన మాన్యాకు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు




బోనకల్, మార్చి 29 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గిరిజన కాలనీకి చెందిన గుగులోతు మాన్యా గత ఆరు నెలల క్రితం పక్షవాతం రావడం తో స్థానిక మేఘశ్రీ హాస్పిటల్స్ లో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ వైద్య సేవలు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు హాస్పటల్ నందు బిల్లులను పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. గురువారం బోనకల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ వారి చేతుల మీదగా 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గుగులోతు మాన్య కు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సిఫార్సు మేరకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా నేడు మాన్యాకు రూ. 45 వేల చెక్కును టిఆర్ఎస్ బోనకల్ గ్రామ శాఖ అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

### బోనకల్ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి అందజేత



బోనకల్, మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో గిరిజన కాలనీకి చెందిన గుగులోతు మాన్యాకు బోనకల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ వారి చేతుల మీదగా 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం లబ్ధిదారుడు గుగులోతు మాన్య దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సిఫార్సు మేరకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో అనారోగ్యం తో బాధపడుతున్న మాన్యాకు 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేయడం జరిగిందని ఈ మేరకు వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుడు గుగులోతు మాన్య దంపతులు మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబమని , ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటున్న మాకు అనారోగ్యం పాలై చాలా ఇబ్బందులు పడ్డామని ఈ సమయంలో మాజీ జడ్పిటిసి బానోత్ కొండ చొరవతో మాకు ఈ 45 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించిన లింగాల కమల్ రాజు కు, పువ్వాడ అజయ్ కుమార్ కు, సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటిసి బానోతు కొండ, గ్రామ పార్టీ కార్యదర్శి తెల్లూరి రమేష్, నాయకులు మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, గంగుల పుల్లయ్య, మోర్ల నరసింహారావు, భూక్యా సైదా, బాదావత్ గాంగు, బానోతు రాజు, గుగులోతు శ్రీను, అంతోటి రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతిభా విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




మేడిపల్లి, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ ఇందిరానగర్ కాలనీలోని ప్రతిభ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రతిభ మహోత్సవ్ 2023 పేరిట వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 100% ఫలితాలు సాధించి పాఠశాల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పేద మధ్యతరగతి ప్రజల పిల్లలకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న ప్రతిభ స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు సవీకులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జి సుధారాణి, పాఠశాల డైరెక్టర్ గాదే సత్యనారాయణ, పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వామివారికి 80 వేల వెండి, కిరీటాలు అందజేత..



తల్లాడ, మార్చి 30 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఉన్న శ్రీ రామలక్ష్మణవెంకటేశ్వర స్వామి దేవాలయానికి దాతలు వెండి, కిరీటాలను వితరణగా అందించారు. గ్రామానికి చెందిన చెరుకూరి గోపాలరావు, చెరుకూరి కుటుంబరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు అన్నదమ్ములు సుమారు 80వేలు విలువ చేసే వెండి, కిరీటాలను స్వామివారికి సమర్పించారు. శ్రీరామనవమి సందర్భంగా వారు తొలుత ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారికి కిరీటాలను బహుకరించారు. ఈ సందర్భంగా రాములోరి కల్యాణం గ్రామంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఆలయ కమిటీ పెద్దలు కళ్యాణపు సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఆత్మ డైరెక్టర్ శెట్టిపల్లి లక్ష్మణ్ రావు, కల్యనపు శ్రీనివాసరావు, కల్యాణాపు కృష్ణయ్య, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామ్యే కాదు.. రవితేజ కూడా



క్రేజున్న కొత్త సినిమాల అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యా అవ్వగానే టికెట్లు బుక్ చేసేసుకుంటుంటారు సినీ ప్రేమికులు. అలాగే క్రేజీ సీజన్లలో తమ సినిమాలను రిలీజ్ చేసుకోవడానికి నిర్మాతలు కూడా అలాగే బుకింగ్స్ మొదలుపెట్టేస్తుంటారు. సంక్రాంతికి మినిమం ఆరు నెలల ముందే బెర్తులు బుక్ అయిపోతుంటాయి. ఆ తర్వాత పండుగల్లో ఎక్కువ క్రేజ్ ఉన్నదంటే దసరానే. అప్పుడు కూడా స్కూళ్లకు వారం పది రోజుల సెలవులు ఉంటాయి జనాలు సినిమాలు చూసే మూడ్లో ఉంటారు కాబట్టి రెండు మూడు పేరున్న సినిమాలు ఒకే వీకెండ్లో రిలీజవుతుంటాయి. ఈ సారి దసరాకు ఆల్రెడీ రామ్ సినిమా ఖరారైంది. బోయపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అన్ టైటిల్డ్ మూవీని దసరా కానుకగా అక్టోబరు 20న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సినిమా డేట్ వచ్చిందో లేదో మరో సినిమాను దసరా రేసులోకి తెచ్చేశారు. మాస్ రాజా రవితేజ కొత్త చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' కూడా దసరా కానుకగా అక్టోబరు 20నే రిలీజ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. గజ దొంగ టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వంశీ రూపొందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది. ఒక సినిమాకు డేట్ ఇచ్చారంటే ఇక ఎందుకైనా మంచిదని వేరే వాళ్లు కూడా అలెర్ట్ అయి ఇలాంటి క్రేజీ సీజన్ల మీద కర్చీఫ్ వేయడం మామూలే. ప్రస్తుతానికి దసరాకు రెండు క్రేజీ సినిమాలు కన్ఫమ్ అయ్యాయి. ఇదే టైంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో బాలయ్య కథానాయకుడిగా తెరకెక్కుతున్న సినిమా కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతానికి మేకర్స్ ఆ సీజన్ మీదే కన్నేశారు. త్వరలో క్లారిటీ రావచ్చు. బాలయ్య సినిమా కూడా ఖరారైతే దసరాకు బెర్తులు ఫుల్ అయిపోయినట్లే.

### రానా నాయుడు.. తెలుగు వెర్షన్ లేపేశారుగా!



విక్టరీ వెంకటేష్ రానా కాంబినేషన్ లో వచ్చిన వెబ్ సిరీస్ రానా నాయుడు. ఈ వెబ్ సిరీస్ రెండు వారాల క్రితం నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది. మాఫియా బ్యాక్ డ్రాప్ లో తండ్రి కొడుకుల కథాంశం గా ఈ వెబ్ సిరీస్ ని ఆవిష్కరించారు. అయితే ఈ వెబ్ సిరీస్ కోసం వెంకటేష్ రాణా ప్రమోషన్ చేస్తున్న సమయంలో నే ఫ్యామిలీ తో కలిసి చూడొద్దు అని పదేపదే చెప్పేవారు. ఇందులో ఎక్కువ గా బూతు సంభాషణలు ఉండటం దీని కి ప్రధాన కారణమని చెప్పాలి. ఇక వెబ్ సిరీస్ రిలీజ్ అయిన తర్వాత చూసిన ప్రేక్షకులు పెద్ద గా సంతృప్తి చెందలేదు. కంటెంట్ పరం గా ఓకే అనుకున్న శ్రుతిమించిన బూతు సంభాషణలు వెబ్ సిరీస్ పై నెగిటివ్ టాక్ తీసుకువచ్చాయి. విక్టరీ వెంకటేష్ ఇంతవరకు బిల్డ్ చేసుకున్న బ్రాండ్ ఇమేజ్ మొత్తం కూడా రానా నాయుడు కారణం గా దెబ్బతింది అనే విమర్శలు వచ్చాయి. వెంకట్ వెంకటేష్ అభిమానించే ఫ్యాన్స్ అయితే చాలా డిసప్పాయింట్ అయ్యారు. ఇక కొంతమంది సెలబ్రిటీ ప్రముఖుల కు కూడా రానా నాయుడు వెబ్ సిరీస్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కథను చెప్పడాని కి బూత్ డైలాగులు వాడాల్సిన అవసరం ఏముంది అంటూ విమర్శించారు. విజయ శాంతి లాంటి రాజకీయ సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో ఏకం గా వార్నింగ్ ఇవ్వడం విశేషం. ఇలా అన్ని వైపుల నుంచి రానా నాయుడు వెబ్ సిరీస్ పై విమర్శలు వస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా నెట్ ఫ్లిక్స్ లో ఉన్నపలంగా రానా నాయుడు తెలుగు వెర్షన్ వెబ్ సిరీస్ ని తొలగించారు. అయితే హిందీ వెర్షన్ మాత్రం అలాగే ఉంది. అభిమానులు రెగ్యులర్ ఆడియన్స్ నుంచి వస్తున్న నెగిటివ్ టాక్ కారణంగానే తెలుగు వెర్షన్ వెబ్ సిరీస్ ని తొలగించినట్లుగా తెలుస్తుంది. అయితే సర్వర్ ఇష్యూ వలన తొలగించి ఉంటారని కొంతమంది భావిస్తూ ఉన్నారు.

## ఐకాన్ కోసం దిల్ రాజు ఊహించని నిర్ణయం



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో పుష్ప2 సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఏకంగా 1000 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ అందుకోవాలని అల్లు అర్జున్ లక్ష్యంగా పెట్టుకున్నారు. దానికి తగ్గట్లుగానే యూనివర్సల్ గా రీచ్ అయ్యేవిధంగా హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ మూవీలో ఉండేలా ప్లాన్ చేస్తూ ఉన్నారు. సాంగ్స్ కూడా మొదటి పార్ట్ కంటే మరింత బెస్ట్ గా ఉండేలా దేవి శ్రీ ప్రసాద్ ప్రయత్నం చేస్తూ ఉండడం విశేషం. పుష్ప సినిమా తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తరువాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో మరో పాన్ ఇండియా మూవీ ఉంటుంది. గతంలో అల్లు అర్జున్ దిల్ రాజు ప్రొడక్షన్ లో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఐకాన్ అనే సినిమాని చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి అందరికి తెలిసిందే. అయితే ఏవో కారణాలవల్ల ఈ ప్రాజెక్టుని పక్కనపెట్టి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల వైకుంఠపురంలో మూవీ చేశారు. తరువాత పుష్ప సినిమాతో బిజీ అయిపోయారు. ప్రస్తుతం బన్నీ ఆలోచనలో కూడా ఐకాన్ సినిమా లేదనే మాట టాలీవుడ్ వర్గాలలో వినిపిస్తూ ఉంది. అయితే దిల్ రాజు మాత్రం అల్లు అర్జున్ తో ఐకాన్ మూవీ చేయాలని గట్టిగా ఫిక్స్ అయినట్లుగా సమాచారం. పాన్ ఇండియా ఇమేజ్ రావడంతో అల్లు అర్జున్ కేవలం సక్సెస్ ఫుల్ స్టార్ దర్శకులతో మాత్రమే సినిమా చేయాలని డిసైడ్ అయినట్లుగా ప్రచారం నడుస్తుంది. గతంలో వక్కంతం వంశీ దర్శకత్వంలో నా పేరు సూర్య అనే మూవీ చేశారు. దర్శకుడిగా అదే వంశీకి మొదటి సినిమా కావడంతో మేకింగ్ పరంగా తడబడ్డారు అనే మాట వినిపించింది. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ కూడా మరోసారి అలాంటి తప్పు రిపీట్ కాకూడదని కేవలం స్టార్ దర్శకులతో మాత్రమే సినిమాలు చేయాలని డిసైడ్ అయినట్లుగా టాక్. ఒకవేళ ఐకాన్ సినిమా అల్లు అర్జున్ తో దిల్ రాజు చేయాలని అనుకుంటే మాత్రం కచ్చితంగా దర్శకుడు వేణు శ్రీరామ్ కాకుండా లైన్ లైట్ లో స్టార్ దర్శకుడుగా ఉన్న వ్యక్తిని తీసుకోవాల్సి ఉంటుంది. మరి ఇది సాధ్యమవుతుందా అనేది చూడాలి.

## తెలుగు పరిశ్రమకు మరో 'ఆణిముత్యం' దొరికిందోచ్..!



అవకాశాలు రావడం కష్టమే కానీ వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం కూడా అంతకుమించిన కష్టం. ముఖ్యంగా నూతన దర్శకులకు ఇది చాలా రిస్క్ అని చెప్పొచ్చు. దర్శకుడిగా తొలి సినిమా అంటే కెరీర్ కి మొదటి మెట్టు అలాంటి స్టెప్ ని చాలా జాగ్రత్తగా ఎంచుకోవాల్సి ఉంటుంది. అయితే చాలామంది దర్శకులు తొలి ప్రయత్నంతో అలరించినా కొందరు మాత్రం ఫెయిల్ అవుతూ వచ్చారు. కానీ మొదటి సినిమాతోనే తమ మార్క్ చూపించిన కొందరు దర్శకులు కూడా ఉన్నారు. అలాంటి వారిలో దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఉన్నారు. తొలి సినిమా అది కూడా నాని లాంటి హీరోతో.. అడిగినంత బడ్జెట్.. కేవలం అతని మీద ఉన్న నమ్మకంతో నాని చాలా పెద్ద రిస్క్ చేశాడు. తీరా చూస్తే దసరా సినిమా నాని నమ్మకాన్ని నిలబెట్టేలా చేశాడు డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల. తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో రా అండ్ రస్టిక్ సినిమాగా వచ్చిన దసరా సినిమా దర్శకుడిగా శ్రీకాంత్ ప్రతిభని నిరూపించింది. కథ ఎంత బాగా రాసుకున్నా కథనం ఎంత పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకున్నా తొలి సినిమా బెరుకు కచ్చితంగా ఉంటుంది. అయినా సరే శ్రీకాంత్ దాన్ని చాలా బాగా హ్యాండిల్ చేశాడు. అయితే దసరా చూసిన కొందరు ఫస్ట్ హాఫ్ బాగుంది.. సెకండ్ హాఫ్ ఇంకాస్త బెటర్ గా ఉంటే బాగుండేదని అంటున్నారు. అక్కడక్కడ శ్రీకాంత్ దారి తప్పినా ఫైనల్ గా నాని దసరాని మాత్రం బాక్సాఫీస్ దగ్గర నిలబెట్టేలా చేశాడు. తెలుగు సినిమాల్లో మట్టి వాసన.. కల్ట్ క్లాసిక్స్ రావట్లేదు అనుకునే టైం లో ఇప్పుడు మేకర్స్ అంతా అదే తరహా సినిమాలు చేస్తూ వస్తున్నారు. రంగస్థలం పుష్ప తరహాలో దసరా కూడా ఒక కొత్త టర్న్ అని చెప్పొచ్చు. తమిళ దర్శకులు వెట్రిమారన్ బాల లాంటి దర్శకులు తెలుగులో లేరని మన వాళ్లు అంటుంటారు. ఇదిగో వచ్చాడు మనకు కూడా ఆ తరహా దర్శకుడు అతని పేరే శ్రీకాంత్ ఓదెల అని చెప్పుకునేలా చేశాడు. దసరా సినిమా చూసిన కొందరు తెలుగు పరిశ్రమకు మరో ఆణిముత్యం దొరికిందని చెప్పుకుంటున్నారు. అతనిలో ప్రతిభని గుర్తించి అవకాశం ఇచ్చిన నానికి.. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకున్న శ్రీకాంత్ ఓదెలకు ఈ సినిమా ఫలితం ఒక కిక్ ఇస్తుంది. అంతేకాదు తెలుగు సినిమాకు తనదైన సంతకం చేసేందుకు మొదటి మెట్టుగా దసరా సినిమాతో ఆడియన్స్ కు ఇన్విటేషన్ ఇచ్చాడు శ్రీకాంత్ ఓదెల.

## రామ్ చరణ్.. ఆ సినిమాకు గ్లోబల్ ట్యాగ్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా అనేక రికార్డులను క్రియేట్ చేశారు. ముఖ్యంగా రామ్ చరణ్ అమెరికాలో ఆస్కార్ ప్రచార సమయంలో మీడియా దృష్టిని చాలా ఆకర్షించాడు. దీంతో ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు చరణ్ను గ్లోబల్ స్టార్గా అని పిలుస్తున్నారు. ఇక నుంచి గ్లోబల్ స్టార్ అనే ట్యాగ్ రామ్ చరణ్ కు కంటిన్యూ అవ్వాలని కోరుకుంటున్నారు. అయితే తాజాగా రామ్ చరణ్ నెక్స్ట్ సినిమా గేమ్ ఛేంజర్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించిన విషయం అందరికీ తెలిసిందే. ఆ పోస్టర్ లో కూడా గ్లోబల్ స్టార్ అండ్ మెగా పవర్ స్టార్ అని రాసి ఉంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్కు కొంత గుర్తింపు వచ్చి ఉండవచ్చు కానీ చరణ్ను కేవలం ఒక్క సినిమాతో గ్లోబల్ స్టార్ అని పిలవడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాటు నాటు పాట వల్లే రామ్ చరణ్ ఎన్టీఆర్ లను మీడియా ఆకర్షించి ఉండవచ్చని అంటున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా రికార్డులు అవార్డులు దక్కించుకోవడం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం వంటివి జరిగాయంటే డైరెక్టర్ రాజమౌళి వల్లే అని మరికొంత మంది చెబుతున్నారు. రామ్ చరణ్ను గ్లోబల్ స్టార్ అని పిలవాలంటే.. అతని తదుపరి చిత్రం గేమ్ ఛేంజర్ కూడా ఆర్ఆర్ఆర్ స్థాయిలో కలెక్షన్లు రాబట్టాలని అంటున్నారు. ఆ సినిమాతోనే అనేక అవార్డులు రికార్డులు క్రియేట్ చేసి ఇతర దేశాలను సందర్శించి.. వారి ప్రశంసలను అందుకోవాలని వివరిస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరిన్ని పాన్ ఇండియా చిత్రాలు చేసి.. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు పొందినప్పుడే ఆయనకు క్రేజ్ పెరుగుతుందన్నారు. కమర్షియల్ సినిమాల్లోనూ నటించి విదేశాల్లోనూ విపరీతమైన కలెక్షన్లు సాధిస్తేనే.. చెర్రీ గ్లోబర్ స్టార్ ట్యాగ్ కు అర్హులు అంటూ కామెంట్లు చేస్తున్నారు. చరణ్ అభిమానులు అతన్ని గ్లోబల్ స్టార్ అని హైప్ చేయడం ద్వారా చెర్రీ ఓవర్ టైం పని చేయాల్సి వస్తుంది మరికొంత మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా ఆర్ఆర్ఆర్ సినిమాను బ్రేక్ చేయాలంటే చాలా ఒత్తిడితో పాటు మరింత కష్టపడాల్సి వస్తుందంటున్నారు. గేమ్ ఛేంజర్ సినిమా పెద్దగా వసూళ్లు సాధించలేకపోయినా ప్రేక్షుకలను ఆకట్టుకోలేకపోయినా గ్లోబర్ స్టార్ ట్యాగ్ పై విపరీతమైన ట్రోల్స్ వస్తాయని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి చూడాలి చెర్రీ గ్లోబల్ స్టార్ ట్యాగ్ ను నిలబెట్టుకోగలడా లేదా అనేది.

## మరో లక్కీ ఆఫర్ కొట్టేసిన సుజిత్

రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్ గా మారిన సుజీత్ సింగ్ రెండో సినిమాకే ఏకంగా ప్రభాస్ ను డైరెక్ట్ చేసే అవకాశం దక్కించుకున్నాడు. యూవీ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ప్రభాస్ హీరోగా సాహో అనే భారీ బడ్జెట్ సినిమా చేశాడు. కానీ ఆ సినిమా కమర్షియల్ గా వర్కౌట్ అవలేదు. హిందీలో కలెక్షన్స్ బానే వచ్చినా తెలుగులో మాత్రం ఊహించిన మేర ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ దెబ్బతో సుజిత్ మరో సినిమా ఒప్పుకోవడానికి చాలా సమయం పట్టింది. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి లూసిఫర్ స్క్రిప్ట్ పనులు కూడా కొన్నాళ్లు చూశాడు. కానీ డైరెక్టర్ మాత్రం కాలేకపోయాడు. అయితే ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ కి ఒక స్క్రిప్ట్ చెప్పి ఒప్పించిన సుజిత్ ఒరిజినల్ గ్యాంగ్ స్టార్ పేరుతో ఆ సినిమా తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రస్తుతానికి పవన్ కళ్యాణ్ వేరే సినిమాలో షూటింగ్స్ లో బిజీ బిజీగా గడుపుతూ రాజకీయాల మీద కూడా దృష్టి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో సుజీత్ సింగ్ కి ఇంకా పవన్ డైరెక్ట్ చేసే టైం రాకపోవడంతో ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీ బిజీగా గడుపుతున్నాడు. సినిమా షూటింగ్ ఎక్కడ చేయాలని ఇప్పటికే లొకేషన్స్ వెతికే పనిలో కూడా పడ్డాడు. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద డీవీవీ దానయ్య ఈ సినిమాని భారీ బడ్జెట్ తో తెరకెక్కించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒరిజినల్ గ్యాంగ్ స్టార్ అనే పేరుతో సంబోధిస్తున్నారు. కానీ ఆ పేరుతో రిలీజ్ చేస్తారా లేదా అనే విషయం మీద క్లారిటీ లేదు. కేవలం పవన్ కళ్యాణ్ సుజిత్ కాంబినేషన్లో సినిమా అనే అనౌన్స్మెంట్ తప్ప ఆ సినిమాకి సంబంధించి ఎలాంటి వివరాలు బయటకు రాకుండా సినిమా యూనిట్ జాగ్రత్త పడింది. ఇప్పుడు ఆసక్తికర అంశం ఏమిటంటే... ఈ సినిమా పూర్తి అయిన వెంటనే హోంబాలే ఫిలింస్ బ్యానర్ మీద సుజిత్ ఒక సినిమా చేయడానికి అడ్వాన్స్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989